
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
గుంటూరు జిల్లా వార్తలు
7
బుధవారం 27 ఆగస్టు 2025





● చిలకలూరిపేటలో అమెరికన్ డైమండ్స్‌తో గణనాథుని విగ్రహం

గణపతి బప్పా మోరియా



మట్టి బొమ్మల కొనుగోలు



బంతిపూలు, పత్రితో

- జిల్లా వ్యాప్తంగా చవితి ఉత్సవ శోభ
- పందిళ్లలో కొలువుదీరిన భారీ గణనాథులు
- పల్లె, పట్టణాల్లో చవితి పండుగ కోలాహలం

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చవితి వేడుకలకు మండపాలు ముస్తాబయ్యాయి. బుధవారం వినాయక చవితి పర్వదినంతో జిల్లా అంతటా ఉత్సవ శోభ నెలకొంది. పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా గణపతి ఉత్సవాలకు భక్తులు భారీగా ఏర్పాట్లు చేశారు. సంప్రదాయం ఉట్టి పడేలా పందిళ్లలో అరటి బోదలు, మామిడి ఆకుల తోరణాలతో సుందరంగా అలంకరించారు. గుంటూరు ఏటుకూరు రోడ్డులోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం ఎదుట వాసవీ యూత్ ఆధ్వర్యంలో 19 అడుగుల భారీ విగ్రహం కొలువుదీరింది. గుంటూరు, తెనాలి, మంగళగిరి, పొన్నూరులతోపాటు పలు గ్రామాల్లో కూడా ఉత్సవాలకు నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం నుంచే విశేషపూజలు అందుకునేందుకు భారీ గణనాధుల విగ్రహాలు ఇప్పటికే కొలువుదీరాయి. గత ఏడాది కంటే మండపాలు గణనీయంగా పెరగ్గా కార్యక్రమాలను ఆర్భాటంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేశారు. సినీ సెట్టింగ్ తరహాలో చవితి పందిళ్లను తీర్చిదిద్దారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో పందిళ్లను శోభాయమానంగా అలంకరించారు. చిన్నారులు నుంచి వృద్ధుల వరకు ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

మల్లె మూర రూ.70

చవితితో పూజాద్రవ్యాలు ధరలను వ్యాపారులు అమాంతం పెంచేశారు. మల్లెపూలు మూర రూ.70లకు విక్రయించగా బంతి పూలు మూర రూ.20 వరకు విక్రయించారు. ఇక కొబ్బరికాయ సైజును బట్టి రూ.50, అరటి పళ్లు డజను సైజును బట్టి రూ.70 నుంచి రూ.100 వరకు విక్రయించారు. చామంతి, గులాబి వంటి పూలు 100 గ్రాములు రూ.50 నుంచి రూ.60 వరకు విక్రయించారు. గుంటూరులోని ప్రధాన స్వీట్ షాపుల్లో వినాయక చవితికి స్పెషల్ వంటకాలను అందుబాటులో ఉంచారు. స్వామివారికి నైవేద్యం పెట్టేందుకు పాలతాలికలు, చక్కెర పొంగలి, పులిహోర, గారెలు, బూరెలు, తదితర వంటకాలతో రూ.500 నుంచి స్పెషల్ ప్యాకేజీలతో భక్తులకు అందిస్తున్నారు.

● ఊరేగింపులు.. కొనుగోళ్ల సందడి..

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వినూత్న రూపాల్లోని విగ్రహాలను అమ్మకాలకు సిద్ధం చేశారు. దీంతో తయరీదారుల నుంచి విగ్రహాలను కొనుగోలు చేసిన ఉత్సవ నిర్వాహకులు ఊరేగింపుగా మండపాలకు తరలించారు. దీంతో మంగళవారం ఉదయం నుంచి ఆయా ప్రాంతాల్లో సందడి నెలకొంది. డప్పు వాయిద్యాలతో యువకులు హడావుడి చేశారు. వినాయక ప్రతిమలు, పత్రి, పూజా సామగ్రి విక్రయాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. మంగళవారం వివిధ స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశాయి. మట్టి ప్రతిమలను కొనుగోలు చేసేందుకు అత్య ధిక శాతం మంది ప్రజలు ఉత్సాహం చూపారు.

ఉచిత విద్యుత్‌పై హర్షం..

రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం గణపతి ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ప్రకటించింది. ఈ మేరకు విద్యుత్‌శాఖకు మంగళవారం సాయంత్రం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందినట్లు అధికారులు తెలిపారు. ఉచిత విద్యుత్ అమలుతో నవరాత్రులు నిర్వహించే ఉత్సవ కమిటీలతో పాటు ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వా నికి ఆయా వర్గాలు కృతజ్ఞతలు తెలిపాయి. భక్తుల విరాళాలతో ఉత్సవాలను నిర్వహించే కమిటీలకు ఉచిత విద్యుత్ పెద్ద ఊరటగా మారింది. గతంలో మండపాలకు వినియోగించే విద్యుత్‌కు కిలో వాట్ కు రూ.2,400 ట్రాన్స్‌కో వసూలు చేసేది. భారీ మండపాలకు దాదాపు 20 కిలో వాట్ల వరకు విద్యుత్‌ను వినియోగిస్తారు. ఈ ప్రకారం పెద్ద మండపాలకు రూ.18,900 నుంచి రూ.37,000 వరకు విద్యుత్ ఛార్జి ఖర్చయ్యేది. ఈ సారి ఉచిత విద్యుత్‌తో ఆ మేర భారం తగినట్లేనని ఉత్సవ కమిటీలు తెలిపాయి. ప్రతి మండపానికి బుధవారం సాయంత్రా నికి మీటర్లు ఏర్పాటు చేసి ఏ మేరకు విద్యుత్ వినియోగించుకున్నారో రీడింగ్ తీసి ప్రభుత్వానికి నివేదిక పంపేందుకు అధికా రులు సిద్ధమ య్యారు. దీని ఆధారంగా ట్రాన్స్‌కోకు విద్యుత్ ఖర్చును ప్రభుత్వం చెల్లించనున్నది.



పత్రితో ఓ సెల్ఫీ



పూల మార్కెట్‌లో ఇలా..

9 గ్రామాలకు.. తీపికబురు

ఎస్సీ జనాభా ఎక్కువ ఉన్న పల్లెలకు రూ.40 లక్షలు

రోడ్లు, కాల్వలు, సామాజిక భవనాల నిర్మాణానికి వినియోగం



(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తొమ్మిది గ్రామాలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న పంచాయతీలకు అదనపు నిధులను విడుదల చేసింది. ఎంపిక చేసిన గ్రామాల్లో రూ.40 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం వచ్చింది. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద రూ.20 లక్షలతో పాటు ఉపాధి హామీ పథకం నుంచి మ్యాచింగ్ గ్రాంట్‌గా మరో రూ.20 లక్షలు ఎంపిక చేసిన ఒక్కో గ్రామానికి కేటాయించారు. ఎస్సీ జనాభాను ప్రామాణికంగా తీసుకుని గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని గ్రామాలను ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద ఎంపిక చేశారు. గ్రామ జనాభాలో ఎస్సీలు 50 శాతం కన్నా ఎక్కువ ఉంటారో ఆ గ్రామాలను ప్రస్తుతం ఎంపిక చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తొమ్మిది గ్రామాల్లో ఎస్సీ జనాభా ఎక్కువ ఉంది కాబట్టి ఈ అదనపు నిధులు పొందేందుకు అర్హత సాధించినట్లు అధికారులు చెబుతున్నారు. నిధులు ఎస్సీ జనాభా ప్రమాణికంగా విడుదలైనా ఖర్చు మాత్రం గ్రామంలో ఎక్కడ అవసరం ఉంటే అక్కడ వినియోగించుకోవచ్చు. సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రెయిన్లు, సామాజిక భవనాలు, తాగునీటికి అవసరం అయిన పనులను కూడా చేసుకోవచ్చు.

ఎంపికైన గ్రామాలు

గుంటూరు జిల్లా: ఐనవోలు (తుళ్లూరు), అన్నవరం (పెదనందిపాడు), బ్రాహ్మణ కోడూరు(పొన్నూరు) **బాపట్ల జిల్లా:** అనంతవరం, ఈపూరు (కొల్లూరు), ఈతేరు(బాపట్ల), మోపర్రు (అమృతలూరు) **పల్నాడు జిల్లా:** అందుకూరు (క్రోసూరు), ముతనపల్లి (రొంపిచర్ల)

గ్రామాభివృద్ధికి అవకాశం



ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద విడుదలైన అదనపు నిధులతో గ్రామీణాభివృద్ధికి సువర్ణ అవకాశం వచ్చినట్లే. ఈ నిధులు వినియోగించి ఆయా గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులు మెరుగు పర్చుకోవచ్చు. సీసీ రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సరఫరా తదితర సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది.

- వీర్ల జ్యోతిబసు, సీఈఓ

బార్ లైసెన్సు.. సైలెన్స్

- దరఖాస్తులపై స్పందన నిల్
- బార్లపై ఆసక్తి చూపని వ్యాపారులు
- బాపట్ల జిల్లాలో 15 బార్లకు సున్నా దరఖాస్తులు
- గుంటూరు జిల్లాలో 92, పల్నాడులో 40 బార్లకు..
- మూడు జిల్లాలో 176 బార్లలో 29కి 75 దరఖాస్తులు
- మళ్లీ 29 వరకు పొడిగిస్తూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన బార్ పాలసీపై వ్యాపారులు ఆసక్తి చూపడంలేదు. గత వైసీపీ హయాంలో ప్రభుత్వ వైన్స్‌ను తొలగించి ప్రైవేటుగా వైన్స్‌లకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలపగా పెద్దఎత్తున వ్యాపారులు ముందుకు వచ్చారు. దరఖాస్తు ఫీజుల రూపంలోనే రూ.కోట్లలో ఆదాయం సమకూరింది. ఈ నేపథ్యంలో బార్లకు కూడా పెద్దఎత్తున పోటీ వస్తుందని ప్రభుత్వం ఆశించింది. అయితే కనీస స్థాయిలో కూడా వ్యాపారులు స్పందించక పోవడం గమనార్హం. వైన్స్‌కు లాగానే ఒక్కొక్కరు ఎన్ని బార్లకైనా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినా వ్యాపారుల నుంచి స్పందన లేదు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో 176 బార్ల ఏర్పాటుకు ఈ నెల 18 నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా వాటిలో 75 మంది వ్యాపారులు ముందుకు వచ్చారు. ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఒక్కో బార్ లైసెన్స్‌కు కనీసం 4 దరఖాస్తులు రావాల్సి ఉంది. ఆ లెక్కన మూడు జిల్లాలో 176 బార్లకు 704 దరఖాస్తుల రావాల్సి ఉంది. అయితే 10.65 శాతం అంటే 75 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. బాపట్ల జిల్లాలో 15, గుంటూరు జిల్లాలో 92, పల్నాడులో 40 బార్లకు ఇప్పటి వరకు సున్నా దరఖాస్తులు రావడంపై అధికారులు ఆశ్చర్యపోతున్నారు. నగరపాలక సంస్థ, మున్సిపల్ పట్టణ, పంచాయతీల ప్రకారం బార్ల ఏర్పాటుకు ఎక్సైజ్‌శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తులకు గడువు మంగళవారంతో ముగిసింది. పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో ప్రధాన పట్టణాల్లో కూడా బార్ల ఏర్పాటుకు ఒక్కరు కూడా ముందుకు రాలేదు.

● గుంటూరు జిల్లాలో 110 బార్లు ఉండగా కేవలం 18 బార్లకు మాత్రమే 47 దరఖాస్తులు వచ్చాయి. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఆరు బార్లకు నాలుగు, మంగళగిరిలో మూడు బార్లకు నాలుగు చొప్పున దరఖాస్తులు వచ్చాయి.



ఆర్థిక భారమని వెనకడుగు..

తొలుత బార్ల ఏర్పాటుకు ఆశావహులకు ప్రభుత్వం ఉచిత ఎన్‌రోల్‌మెంట్‌కు అవకాశం కల్పించింది. దీంతో ఎక్కడిక్కడ పలువురు పేర్లను నమోదు చేసుకున్నారు. తీరా దరఖాస్తుల విషయానికి వచ్చేసరికి వెనక్కి తగ్గారు. ఉచిత ఎన్‌రోల్‌మెంట్ తర్వాత ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.10,000 చెల్లించడంతో పాటు దరఖాస్తు రుసుం రూ.5,00,000 చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తాలు నాన్‌రిఫండ్ బుల్‌గా ప్రభుత్వం ప్రకటించింది. మార్గదర్శకాల ప్రకారం ఒక్కో షాపుకు కనీసం 4 దరఖాస్తులు వస్తేనే లాటరీ ప్రక్రియ జరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. మూడేళ్ల పాటు లైసెన్సును వర్తింపచేసేలా తొలి ఏడాదికి లైసెన్స్ రుసుం రూ.55 లక్షలు, రెండో ఏడాది రూ.60.50 లక్షలు, మూడో ఏడాది రూ.66.55 లక్షలుగా ఫీజు ను ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో (మిగతా 8వ పేజీలో)

31 నుంచి మూడు రోజులు నీటి సరఫరా బంద్

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పైప్‌లైన్ ఇంటర్ కనెక్షన్ పనుల కారణంగా ఈ నెల 31 నుంచి మూడు రోజులు నగరంలో నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నెహ్రూనగర్ రిజర్వాయర్ నుంచి హెచ్‌ఎల్‌ఆర్ రిజర్వాయర్‌కు నీటి సరఫరా జరిగే 900 ఎంఎం డయా పైప్ లైన్‌కు నెహ్రూనగర్ పంప్‌హౌస్, సంజీవయ్యనగర్ గేటు వద్ద ఇంటర్ కనెక్షన్‌కు అధికారులు సిద్ధమయ్యారన్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం నీటి సరఫరా అనంతరం మంగళ, బుధవారాల్లో అనగా సెప్టెంబరు 1, 2 తేదీల్లో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. పనుల కోసం తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్‌లోని ఫిల్టరేషన్ పాయింట్‌ను నిలిపివేస్తామన్నారు. హెచ్‌ఎల్‌ఆర్, స్తంభాలగరువు, గుజ్జనగుండ్ల, ఏటిఅగ్రహారం, ఏఎంసీ, హౌసింగ్‌బోర్డుకాలనీ, కోర్టు కాంపౌండ్, కేవీపీకాలనీ, వికాస్‌నగర్, శ్యామలానగర్, హనుమయ్యనగర్, నెహ్రూనగర్, రాజీవ్‌గాంధీనగర్, బొంగరాలబీడు, వసంతరాయపురం, శారదాకాలనీ, రెడ్డిపాలెం, గోరంట్ల, నగరాల్లో నీటి సరఫరాకి అంతరాయం కలుగుతుందన్నారు. 2వ తేదీ సాయంత్రం నుంచి పాక్షికంగా, 3న ఉదయం నుంచి యథావిధిగా నీటి సరఫరా జరుగుతుందన్నారు. ఈ కారణంగా ప్రజలు ముందుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.

సాదియాకు కాంస్యం

● జూనియర్ పవర్ లిఫ్టింగ్‌లో పతకం ● శాన్‌జోస్‌లో భారత పతకాన్ని ఎగురవేసిన మంగళగిరి యువతి



మంగళగిరి సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కోస్టారికా రాజధాని శాన్‌జోస్‌లో జరుగుతున్న ప్రపంచ జూనియర్ పవర్ లిఫ్టింగ్ 57 కిలోల విభాగంలో భారత తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరికి చెందిన షేక్ సాదియాఅల్‌మాస్ ఓవరాల్‌గా కాంస్య పతకం సాధించింది. ప్రపంచ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో వరుసగా రెండుమార్లు సాదియా పతకాలు సాధించింది. ఈ పోటీల్లో పాల్గొనడానికి మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారం అందించారు.

సాదియాకు మంత్రి లోకేశ్ అభినందన

పతకం సాధించిన సాదియాఅల్‌మాస్‌కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై సాదియా భారత పతాకాన్ని రెపరెపలాడించి దేశంతో పాటు మంగళగిరికి గర్వకారణంగా నిలిచిందన్నారు. సాదియాకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని, భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సాదియాను ఏపీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, గౌరవాధ్యక్షుడు మద్ది ప్రభాకర్‌రావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయభాస్కరరావు, షేక్ సంధాని, సకల కోటేశ్వరరావు, ఆర్ఎన్ వంశీకృష్ణ తదితరులు అభినందించారు.

వేజండ్ల, శలపాడులో.. ఆర్వోబీలు

- స్థానిక అధికారులతో కలిసి రైల్వే శాఖ సర్వే
- డీపీఆర్‌లు రూపొందించి రైల్వేబోర్డు ఆమోదానికి నివేదన

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): గుంటూరు - తెనాలి రైల్వే సెక్షన్‌లో రెండు రోడ్డు ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీలు)లు నిర్మాణం జరగనున్నాయి. కాపలాదారుతో కూడిన రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్లను దశలవారీగా తొలగించి ఆ స్థానంలో ఆర్వోబీ/ ఆర్‌యూబీలను నిర్మించాలని రైల్వేబోర్డు ఆదేశించింది. ఆ మేరకు గుంటూరు రైల్వే డివిజనల్ అధికారులు వేజండ్ల అడ్డరోడ్డులో ఎల్‌సీ గేటు 239, వడ్లమూడి - శలపాడు మధ్య ఉన్న ఎల్‌సీ గేటు నంబరు 235 వద్ద ఆర్వోబీలను ప్రతిపాదించారు. ఇందులో భాగంగా మంగళవారం రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, సర్వే తదితర శాఖల అధికారులతో కలిసి రైల్వే శాఖ అధికారులు జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేశారు. నారాకోడూరు - తెనాలి రహదారిలో వేజండ్ల అడ్డరోడ్డు నుంచి ఊళ్లోకి వెళ్లే మార్గంలో ఉన్న ఎల్‌సీ గేటు ట్రాఫిక్‌కి ఇబ్బందికరంగా మారింది. రైళ్ల రాకపోకలు పెరిగిన కారణంగా తరచుగా గేటు మూసేస్తుండటంతో వాహనదారులు అసౌకర్యానికి గురౌతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్వోబీని నిర్మించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. అలానే ప్రస్తుతం ఉన్న ఎల్‌సీ గేటు ప్రదేశంలో ఎనిమిది మీటర్ల ఎత్తులో పరిమిత ఎత్తు సబ్‌వేని కూడా నిర్మించాలని గ్రామస్థులు చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నారు. మరోవైపు వడ్లమూడి - శలపాడు మధ్య కూడా ఎల్‌సీ గేటు వద్ద రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

ఇక్కడ కూడా రెండు వరసల ఆర్వోబీని నిర్మించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఆర్వోబీల నిర్మాణంతో విద్యుత్, టెలీకమ్యూనికేషన్స్ కేబుల్స్, స్తంభాలు తొలగించాల్సి ఉంటుంది. అలానే తాగునీటి పైపులైను ఉంటే వాటిని పక్కకు మార్చాలి. ఇందుకోసం గ్రామ పటాలతో జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేపట్టారు. ఇవన్నీ పక్కకు మార్చడానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనాలు రూపొందించి తమకు నివేదించాలని రైల్వేశాఖ అధికారులు కోరారు. అలానే వేజండ్లలో ఆర్వోబీ కోసం కొంత భూసేకరణ చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా కోరారు.

ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి నిధులు కేటాయించండి!

● ఆరోగ్య మంత్రిని కోరిన తూర్పు ఎమ్మెల్యే నసీర్


మంత్రి సత్యకుమార్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

గుంటూరు మెడికల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పేద రోగులకు సంజీవనిగా ఉన్న గుంటూరు ప్రభుత్వా స్పత్రి సమగ్ర ఆస్పత్రిలో వైద్య సదుపాయాల మెరుగుదల కోసం నిధులు కేటా యించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సెక్రటేరియట్‌లో సత్యకుమార్‌ను కలసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గుంటూరు జీజీహెచ్‌లో నేత్ర వైద్య విభాగంలో నీటి కాసులు రోగ నిర్ధారణకు ఆప్టికల్ కోహరెన్స్ టోమోగ్రఫీ, ఫ్రాక్షనల్ ఫ్లో రిజర్వ్ పరికరాలు అవసరమని తెలిపారు. ఆస్పత్రిలో అత్యవసర మరమ్మతులు, నిర్వహణ పనుల కోసం రూ.4.5 కోట్ల నిర్వహణ బడ్జెట్‌ను విడుదల చేయాలని కోరారు. జీజీహెచ్ లో రోగులకు సేవలందించేందుకు ఎఫ్ఎన్‌వో, ఎంఎన్‌వో 120 పోస్టులు అవసరమని, వీటిలో 62 పోస్టులకు ఆమోదం తెలిపే ఫైలు సెక్రటేరియట్ స్థాయిలో పెండింగ్‌లో ఉందని తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జీజీహెచ్‌లో తగిన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

గుంటూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి పర్వదినం సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర(నాని), ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్, గళ్ళా మాధవిలు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా వినాయక చవితి పర్వదినాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలని వారు ఆకాంక్షించారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్తు అంధకారమే

గుంటూరు (విద్య) ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ర్యాంగింగ్‌కు పాల్పడితే విద్యార్థుల భవిష్యత్తు అంధకారమేనని, కొత్త విద్యార్థులతో స్నేహపూర్వకంగా సీనియర్ విద్యార్థులు ఉండాలని ఆర్వీ ఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ అన్నారు. చౌడవరంలోని కళాశాలలో ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డాక్టర్ ఎం.సత్య సాయిరామ్ పాల్గొన్నారు.

పేరు మార్చి.. ఏమారుస్తున్నారు



● నార్త్ ఈస్టు పోయే... అమరావతి నేషనల్ లారీ ఓనర్స్ వచ్చే ● మళ్లీ భయపడిపోతున్న మిర్చి ఎగుమతిదారులు ● కొత్త అసోసియేషన్ వెనక గతంలోని వ్యక్తులున్నారని అనుమానాలు ● అసోసియేషన్‌కి, లారీ కిరాయిలకు సంబంధం ఏమిటని ప్రశ్నలు ● సీఎం చంద్రబాబు ఆదేశాలు పాటించాలని కోరుతున్న ట్రేడర్లు

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఈశాన్య రాష్ట్రాలు, బంగ్లాదేశ్‌కు మిర్చి ఎగుమతులను దెబ్బతీసిన నార్త్ ఈస్టు లారీ ఓనర్స్ అసోసి యేషన్ పీడ సీఎం చంద్రబాబు కఠినమైన ఆదేశాలుతో తొలగిపోయింది. ఆ అసోసియేషన్ ఇప్పటికే మూత పడగా మళ్లీ ఇప్పుడు కొత్తగా మరో సంఘం పుట్టుకొచ్చింది. పేరు మార్చుకొని శ్రీ అమరావతి నేషనల్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌గా కొంతమంది వ్యక్తులు తమని తాము పరిచయం చేసుకొంటూ ది గుంటూరు చిల్లీస్ ఎక్స్‌పోర్ట్స్ అసోసియేషన్‌కు లేఖ రాయడం మిర్చి ట్రేడ్‌లో చర్చనీయాంశంగా మారింది. కొత్తగా లారీ యజమానులు ఎవరూ రాలేదని, పాత వాళ్లే వేరే పేరుతో మెల్లమెల్లగా వచ్చి ఏకు మేకుగా మారి మళ్లీ ఏకచత్రాధిపత్యం వహించాలని చూస్తున్నారన్న అనుమానాలను ఎగుమతిదారులు వ్యక్తపరుస్తున్నారు.

గుంటూరు నుంచి నిత్యం ఈశాన్య రాష్ట్రాలకు మిర్చి ఎగుమతులు వెళుతుంటాయి. దీనిని అవకాశంగా చేసుకొన్న కొందరు వైసీపీ నాయకులు నార్త్ ఈస్టు లారీ ఓనర్స్ అసోసియేషన్ అని స్థాపించి విపరీతంగా కిరాయిలు వసూలు చేశారు. దాంతో మిర్చి ఎగుమతిదారులు బెంబేలెత్తిపోయారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలతో పోల్చితే దాదాపుగా ఇక్కడ లారీ కిరాయి రూ. 30 వేలకు పైగా అధికంగా ఉండటంతో మిర్చి వ్యాపారం తెలంగాణలోని ఖమ్మం జిల్లాకు కదిలిపోయింది. ఒకదశలో ఈశాన్య రాష్ట్రాలకు మిర్చి లారీ ఎక్స్‌పోర్టుకు పెట్టాలంటేనే వ్యాపారస్థులు భయపడిపోయారు. ఇందుకు కారణం అసోసియేషన్‌కు సంబంధం లేకుండా వేరే ఎవరైనా లారీ మాట్లాడుకొంటే సంఘం ముసుగులో రౌడీలు వచ్చి అడ్డుకునేవారు. లారీ టైర్లు కోసేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు.

ఈ విషయం గత ఏడాది సీఎం చంద్రబాబుకు ఇక్కడి వ్యాపారస్థులు నివేదించడంతో ఆయన వెంటనే స్పందించి డీజీపీకి ఆదేశాలు ఇచ్చారు. వ్యాపారస్థుల అభీష్టం మేరకు లారీలు కిరాయికి పెట్టుకునే వాతావరణం కల్పించాలని, ఎవరైనా అడ్డుపడితే కఠినమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దాంతో ఇక్కడి పోలీసులు కఠినంగా వ్యవహరించారు. లారీని కిరాయికి పెట్టుకునే విషయంలో వ్యాపారస్థులకు స్వేచ్ఛ కల్పించారు. ఈ కారణంగా ఖమ్మం జిల్లాకు తరలిపోయిన మిర్చి బిజినెస్‌లో చాలావరకు మళ్లీ వెనక్కు వచ్చేసింది. మరోవైపు వ్యాపరస్థులు ధర కూడా పెంచడంతో రైతుకు ప్రస్తుతం క్వింటాల్‌కు రూ. 14,500 వరకు లభిస్తున్నది.

కాగా శ్రీ అమరావతి నేషనల్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో ఒక లేఖని ది గుంటూరు చిల్లీస్ ఎక్స్‌పోర్ట్స్ అసోసియేషన్‌కు పంపించారు. అందులో అసోసియేషన్ లారీకి లోడింగ్ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తాము నిర్ణీత సమయానికి, నాణ్యమైన సేవలతో మిర్చిని రవాణ చేస్తామని చెబుతూ ప్రతీ రోజు లోడింగ్ పనులు తమ సంఘం లారీలకు కల్పించాలని కోరారు. న్యాయమైన పోటీ ధరలతో రవాణ సేవలు అందిస్తామని ప్రతిపాదించారు. చిల్లీస్ అసోసియేషన్‌తో చర్చించిన తర్వాత కిరాయి నిర్ణయిస్తామంటూ సహకరించాలని కోరారు. అయితే వ్యాపారస్థులు మాత్రం సాఫీగా సాగిపోతున్న కిరాయిల విషయంలో మళ్లీ అసోసియేషన్ పేరు ప్రస్తావన తీసుకురావడం సరికాదని చెబుతున్నారు. ఏమైనా అడ్డు చెబితే తాము నేరుగా సీఎంని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు.

డేటా ఆధారిత పాలనకే పంచాయతీ అభివృద్ధి సూచిక

● జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ క్రిస్టీనా, సీఈఓ జ్యోతి బసు, డీపీఓ సాయికుమార్

గుంటూరు సిటీ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల అభివృద్ధి పురోగతిని అంచనా వేయడానికి, డేటా ఆధారిత పాలనను ప్రోత్సహించడానికి పంచాయతీ అభివృద్ధి సూచిక దోహదపడుతుందని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా పరిషత్‌లో పంచాయతీ అభివృద్ధి సూచికపై జడ్పీటీసీలు, మండల పరిషత్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి ప్రసంగించారు. జాతీయ స్థాయిలో ఉన్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానం చేయడానికి పంచాయతీ అభివృద్ధి సూచిక వ్యూహాత్మక సాధనంగా పనిచేస్తుందని చైర్‌పర్సన్ అన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ వీర్ల జ్యోతిబసు మాట్లాడుతూ పంచాయతీ స్థాయిలో 9 స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల థీములపై పురోగతిని కొలిచి, లోపాలను గుర్తించటంలో పంచాయతీ అభివృద్ధి సూచిక కీలకంగా ఉంటుందని అన్నారు. ఈ విధానం వల్ల పంచాయతీల పనితీరును గ్రేడ్ల రూపంలో చూపించి, వాటికి బాధ్యత ఉండేలా చేస్తుందని, తద్వారా పారదర్శకత పెరగటంతో పాటు ప్రజలకు స్పష్టత ఉంటుందని అన్నారు. డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి బీవీఎస్ సాయి కుమార్, బాపట్ల ఈటీసీ కేంద్రం నుంచి శ్రీనివాసరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుల సత్కారానికి దరఖాస్తుల ఆహ్వానం



శతాధిక వృద్ధుల సత్కారం కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చల్లా హరికుమార్, ట్రస్టీలు

విజయవాడ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శతాధిక వృద్ధులకు సత్కారం నిర్వహించనున్నట్టు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చల్లా హరికుమార్ పేర్కొన్నారు. మంగళవారం దుర్గాపురం విజయ్ నర్సింగ్ కళాశాలలో శతాధిక వృద్ధుల సత్కారం కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన నూరేళ్లు పూర్తిచేసుకున్న వయోవృద్ధులను గుర్తించి వారినందరినీ ఒకే వేదికపై ఉంచి ప్రముఖుల చేతులమీదుగా సత్కరించనున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 12 సార్లు 17 మంది శతాధిక వృద్ధులను గుర్తించి సత్కారం చేశామన్నారు. నూరేళ్లు పూర్తిచేసుకున్న వారు వచ్చేనెల 10లోపు వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో స్వయంగా కానీ, 9848111138, 9347572766 ఫోన్ నంబర్లలో కానీ నమోదు చేయించుకోవాలని కోరారు. శతాధిక వృద్ధుల సత్కారం ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ట్రస్టీలు తట్టి అర్జున రావు, అమరా ఉమామహేశ్వరరావు, కే మధుసూదనరావు, పీ లక్ష్మీ నరసింహరావు, వెంకటేష్ గోదావరి పాల్గొన్నారు.

సీతారామయ్య హైస్కూల్లో ముందస్తు చవితి వేడుకలు

గుంటూరుకార్పొరేషన్,ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు గణపతి చతుర్థి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలో పాఠశాల కమిటీ గౌరవ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, పాఠశాల కమిటీ సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ వినాయక చవితి ప్రాశస్త్యాన్ని పిల్లలకు వివరించారు. పాఠశాల పాలక వర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ళ కృష్ణవేణి, ప్రిన్సిపాల్ దోసకాయల దుర్గాశ్యామ్, ప్రైమరీ కోఆర్డినేటర్ దిల్ జహాన్, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ టి. శ్రీదేవి, ఇంచార్జి కె. హరి ప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణ హితంగా పండుగ జరుపుకుందాం

గుంటూరు(తూర్పు), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పర్యావరణహితంగా వినాయక చవితిని జరుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి బోరు చైర్మన్ కృష్ణయ్య కోరారు. గణేష్ చతుర్థి పురస్కరించుకుని మంగళవారం ఏపీపీసీబి ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయ ఉద్యోగులకు, స్థానికులకు మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మట్టి ప్రతిమలనే పూజించాలన్నారు. ఇవి పర్యావరణ అనుకూలంగా ఉంటాయని, ఈ ప్రతిమలు మట్టిలో కలిసిపోయి నేల సారాన్ని పెంచుతాయన్నారు. ప్రాంతీయ పర్యావరణ ఇంజనీరు నజీనా బేగం మాట్లాడుతూ దాదాపు 3వేల ప్రతిమలను పంపిణీ చేసినట్టు చెప్పారు. సంప్రదాయ పద్ధతుల్లో పండుగను జరుపుకుని, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

నేడు కూడా విద్యుత్ బిల్లులు చెల్లించేలా స్పెషల్ కౌంటర్లు

గుంటూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి):నెలాఖరు నేపథ్యంలో వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించేలా గుంటూరు సర్కిల్ పరిధిలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

మట్టి గణపతులనే పూజిద్దాం : ఎస్పీ

గుంటూరు మెడికల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నానాటికి పెరుగుతున్న పర్యావరణ కాలుష్యం తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజిద్దామని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ సతీష్ కుమార్ కోరారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని పర్యావరణ హితం కోసం మట్టి వినాయకుడి ప్రతిమల అవగాహన పోస్టర్లను ఎస్పీ సతీష్‌కుమార్, 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యర్రగోపుల జయ్‌దీప్, మేకా విజయ్ పాల్గొన్నారు.

గణపతి మెచ్చేలా పండుగ జరుపుకుందాం

గుంటూరు(తూర్పు), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మట్టి ప్రతిమలకు పూజలు చేసి, గణపతి మెచ్చేలా పండుగ జరుపుకుందామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే గుంటూరు నగర కమిటీ, శ్రీ సాకేత రామ మిత్రమండలి అధ్యక్షులు, 4వ మండల ప్రధాన కార్యదర్శి పెద్దింటి కృష్ణ చైతన్య సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీనగర్‌లో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.

వీవీఐటీయూ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణీ

స్థానిక వీవీఐటీ విశ్వవిద్యాలయం కార్యాలయంలో ఆ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు వినాయక విగ్రహాల ప్రతిమలను స్వయంగా తయారు చేసి స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం సెక్రటరీ సూర్యదేవర బద్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● గుంటూరు (విద్య) ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళ డిగ్రి కళాశాలలో మంగళవారం విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బిఎస్ ఆర్కే ప్రసాద్, ప్రిన్సిపల్ రోహిణీ దేవి పాల్గొని వినాయక విగ్రహాలు అందజేశారు.

బార్ లైసెన్సు.. సైలెన్స్

(7వ పేజీ తరువాయి)

వీటిని బేరీజు వేసుకున్న వ్యాపారులు, ఆర్థికంగా భారమని తలచి దరఖాస్తులకు ముం దుకు రాలేదని తెలుస్తోంది. పైగా మద్యం షాపులకు పర్మిట్ రూంలకు అనుమతి ఇవ్వడంతో వ్యాపారం సాగదని వ్యాపారులు బార్లకు దరఖాస్తు చేయడానికి ఆసక్తి చూపలేదన్న వాదన వినిపిస్తోంది. జిల్లాల్లో ఎక్కువగా వైసీపీకి చెందిన వ్యాపారులు బార్లు నిర్వహిస్తుండగా ప్రస్తుతం వారు తిరిగి ఆ వ్యాపారానికి ముందుకురానట్లు సమాచారం. టీడీపీ, జనసేన పార్టీ లకు చెందిన వ్యాపారులు మాత్రమే అక్కడక్కడ దరఖాస్తులు దాఖలు చేసినట్లు తెలిసింది. వచ్చే నెల 1 నుంచి నూతన బార్ పాలసీ అమల్లోకి వస్తుందని గతంలో ప్రభుత్వం ప్రకటిం చింది. బార్ దరఖాస్తులకు వచ్చిన స్పందన మాత్రం అత్యంత తీసికట్టుగా ఉండడంతో ఈ నెల 29 వరకు గడువు పెంచింది. అప్పటికీ దరఖాస్తుల విషయంలో ఇదే రీతిలో స్పందన ఉంటే తదుపరి ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

- బాపట్ల జిల్లాలో 17 బార్లకు 68 దరఖాస్తులు రావాలి. అయితే 16 బార్లకు ఇంతవరకు స్పందనే లేదు. అద్దంకి పరిధిలోని ఓ బార్‌కు మాత్రం 5 దరఖాస్తులు వచ్చాయి. ఈ ఒక్క బార్‌కు లైసెన్స్ ఫీజు తక్కువగా రూ.35 లక్షలు కావడం వల్లే దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. జిల్లా కేంద్రమైన బాపట్లలోని ఓ బార్‌కు ఒక దరఖాస్తు వచ్చినట్లు ఎక్సైజ్‌శాఖ అధికారులు తెలిపారు
- పల్నాడు జిల్లాలో 49 బార్లలో 9 బార్లకు మాత్రమే 22 దరఖాస్తు వచ్చాయి. సత్తెనపల్లిలో మూడు బార్లకు 10, దాచేపల్లి, గురజా లలో ఒక్కో బార్‌కు నాలుగు చొప్పున దరఖాస్తులు వచ్చాయి. చిలకలూరిపేటలోని 10, పిడుగురాళ్లలో 6, మాచర్లలోని 4, వినుకొండలోని 6 బార్లకు ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాలేదు.

స్వచ్ఛంద సంస్థల పాత్ర ఆదర్శనీయం

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి


మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య సంరక్షణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఆదర్శనీయమని పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. నియోజకవర్గంలోని 28వ డివిజన్ వేణుగోపాల్ నగర్ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ అండ్ గాస్పెల్ మిషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ విధమైన ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.

మెగా డీఎస్సీతో నెరవేరిన యువత కల

ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నిర్వహించి, యువత కలలను నిజం చేసినదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని, 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించి, వేలాది మంది యువతకు ఉపాధి కల్పించామ న్నారు. యువత కల నిజం చేస్తున్న నాయకుడు నారా లోకేశ్ అని గళ్ళా మాధవి కొనియాడారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

గుంటూరు ఫినిక్స్ మాల్ వద్ద మట్టి గణపతి విగ్రహాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీల పాల్గొన్నారు.

వడ్డెర నాయకులతో ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశం

నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంగళవారం వడ్డెర నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వడ్డెరుల సంక్షేమం కోసం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారన్నారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రావు, నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

విజ్ఞతతో విఘ్నాధిపతిని కొలుద్దాం : డీఎంహెచ్‌వో

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): విఘ్నాలు రాకుండా కొలిచే విఘ్నాధిపతిని విజ్ఞతతో పూజించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె విజయలక్ష్మి అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం లక్ష్మీపురంలోని గుంటూరు జిల్లా ల్యాబ్ అండ్ ఎక్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి గణపతులను ప్రజలకు ఆమె ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి, డాక్టర్ ఏ నందగోపాల్ , డాక్టర్ నర్మద సాయి లక్ష్మీరెడ్డి, తాడేకోరు శ్రీహరి, ఎం వెంకట లక్ష్మణ్, బీ శ్రీనివాస్, ఎస్‌వీ రమణ పాల్గొన్నారు.

పీఎంవీబీఆర్‌వై ద్వారా యజమానులకు ఆర్థిక ఉపశమనం

● డీఆర్ఎం సుధేష్ణ సేన్


ఈపీఎఫ్‌వో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న డీఆర్ఎం సుధేష్ణ సేన్

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి విక్సిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకం ద్వారా కొత్త ఉద్యోగులను నియమించుకోవడానికి అవసరమైన ఆర్థిక ప్రయోజనాలను అందించడం ద్వారా నూతన ఉపాధి అవకాశాలను సృష్టించడానికి యజమానులను ప్రోత్సహించడమే లక్ష్యమని గుంటూరు రైల్వే డీఆర్ఎం సుధేష్ణ సేన్ అన్నారు. శుక్రవారం స్థానిక పట్టాభిపురంలోని రైల్‌వికాస్ భవన్‌లో ఈ స్కీమ్‌పై ఈపీఎఫ్‌వో సంస్థ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి పీఎఫ్ ఆఫీసు అసిస్టెంట్ కమిషనర్ పీ గోపాల్ సింగ్ అధ్యక్షత వహించారు. డీఆర్ఎం మాట్లాడుతూ పీఎంవీబీఆర్‌వై కింద కేంద్ర ప్రభుత్వం కొత్త ఉద్యోగులకు, యజమానులకు ప్రయోజనాలను నిర్దిష్ట కాలానికి చెల్లిస్తుందన్నారు. తద్వారా యజమానులపై ఆర్థికభారాన్ని తగ్గిస్తుందన్నారు. అలానే వివిధ రంగాల్లో ఉద్యోగాలకల్పనను ప్రోత్సహిస్తుందనఇ చెప్పారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల రైల్వే అధికారులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	111, 119, 130
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

రేపల్లె ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి ప్రయాణం పునరుద్ధరణ

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో వర్కులు కారణంగా చర్లపల్లి వరకే ప్రయాణించి ఆగిపోతున్న రేపల్లె ఎక్స్‌ప్రెస్‌ని తిరిగి సెప్టెంబరు 10వ తేదీ నుంచి పాత కాలమానపట్టిక ప్రకారం ప్రయాణించనుం ది. నంబరు. 17645 సికింద్రాబాద్-రేపల్లె ఎక్స్‌ప్రెస్ నిత్యం మధ్యాహ్నం 12.40కి బయలుదేరుతుంది. నంబరు. 17646 రేపల్లె - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 3.55కి సికింద్రాబాద్ చేరుకొంటుందని సీపీఆర్‌వో ఏ శ్రీధర్ తెలిపారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక అరండల్‌పేట ఒకటో లైన్‌లో రైల్వే స్టేషన్ వద్ద నూజెండ్ల మండలం కొండలరాయునిపాలేనికి చెందిన కాకాని తులసీ రామ్ (17) అదృశ్యమయ్యాడు. తులసీ రామ్ గుంటూరులోని ఓ కార్పొరేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ హాస్టల్లో ఉంటున్నాడు. ఈ నెల 25న ఉదయం నుంచి కనిపించకుండా పోయినట్లు బాలుడు తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రోజా లత తెలిపారు.

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ















ఓటర్ల పరిశీలనపై పూర్తి స్థాయి శిక్షణ

● కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని బూత్ లెవల్ అధికారులందరికి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఓటరు దరఖాస్తులను మరింత మెరుగ్గా పరిష్కరించే విధానంపై శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేశామని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై ఎన్నికల సంఘం నుంచి మార్గదర్శకాలు వచ్చిన వెంటనే బీఎల్వోలు ప్రతీ ఇంటికి వెళ్లి ఓటరుజాబితాలను పరిశీలన చేయటం జరుగుతుందన్నారు. ఇటీవల సచివాలయ ఉద్యోగులు బదిలీలు జరిగిన దృష్ట్యా బీఎల్వో మార్పులు, చేర్పులను పూర్తి చేసి ఆన్‌లైన్‌లో పొందుపరిచామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లు నియమించుకొని వివరాలను అందించాలన్నారు. ఈఆర్వోలు బీఎల్వోల మార్పుల చేర్పుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి, సంబంధిత బూత్‌ల వద్ద వివరాలను ప్రదర్శించాలన్నారు. ఓటరు ధరఖాస్తులను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. మరణించిన వారి ఓట్లను ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు స్థానిక సంస్థల నుంచి మరణ ధ్రువీకరణ పత్రాలను సేకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ టిసేవా కుమార్(ఆప్), చిరతనగండ్ల వాసు(బీఎస్పీ), వైవీ సుబ్బారావు(బీజేపీ), బిళ్లా సునీల్ కుమార్(కాంగ్రెస్), నాయుడు ఓంకార్(టీడీపీ), కొరిటిపాటి ప్రేమ్ కుమార్(వైసీపీ), సీహెచ్ త్రినాథ్(జనసేన), జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కే ఖాజావలి, ఈఆర్వోలు విపత్తుల నిర్వహణ శాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజరు లక్ష్మీకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, ఆర్డీవో శ్రీనివాసరావు, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు చల్లా ఓబులేసు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన కలెక్టర్ నాగలక్ష్మి

పొగాకు కొనుగోళ్లు ఆపడానికి వీల్లేదు

● జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రైతుల దగ్గర నుంచి పొగాకు కొనుగోలు ఆగకూడదని ఇందుకు సంబంధించి, ప్రభుత్వంతో పాటు ప్రతి ప్రైవేట్ కంపెనీలు కూడా కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ అమిలినేని భార్గవ తేజ ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లోని డీఆర్సీ మీటింగ్ హాల్‌లో హెచ్‌డీబీఆర్‌జీ పొగాకు కొనుగోలు చేస్తున్న ప్రైవేటు కంపెనీలు, రైతులు, రైతు సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ తాటిగుట్ల. నరసింహారెడ్డి, రైతులు, ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, కల్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్తు అంధకారమే

గుంటూరు (విద్య) ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల వినియోగంపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వీటికి బానిసలుగా మారితే భవిష్యత్తు అంధకారమేనని అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ రవికుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్లపాడు లోని టెక్నికల్ పాలిటెక్నిక్ కళాశాలలో మత్తు పదార్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇవి వినియోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు అనర్థాలు జరుగుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారుల తీరుతో ఆత్మహత్యలే శరణ్యం

గుంటూరు(తూర్పు), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): గుంటూరు మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు ఉద్దేశపూర్వకంగా ఉపాధి లేకుండా చేస్తున్నారని తెనాలి, సుల్తానాబాద్ చెందిన గంజి దేవి ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ఎదుట మంగళవారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్థానిక నగరంపాలెం పోలీస్ పెరేడ్ మైదానం బయట 15 ఏళ్ల నుంచి చిరు తినుబండారాలు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నానని తెలిపారు. ప్లాట్‌ఫామ్ మీద వ్యాపారం చేస్తున్నప్పటికీ గత మున్సిపల్ కమిష నర్లు, సిబ్బంది మమ్మల్ని ఇబ్బంది పెట్టలేదన్నారు. ప్రస్తుత కమిషనర్ మాపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని వాపోయారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది అంటూ అక్కడ నుంచి వ్యాపారాన్ని తొలగించారన్నారు. దీంతో కోర్టు ఆవరణ బయట ఏర్పాటు చేసుకున్నామని, కాని అక్కడ కూడా వద్దని హెచ్చరించారని తెలిపారు. కలెక్టర్ స్పందించి మాకు తగు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

మెయిన్ అంగన్వాడీలుగా మార్చడం హర్షణీయం

గుంటూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉన్న 6,497 మినీ అంగన్వాడీల్లో 4,687 సెంటర్లను మెయిన్ అంగన్వాడీలుగా మారుస్తూ జీవో విడుదల చేయడం హర్షణీయమని ఏపీ తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గడ్డం అనంత లక్ష్మి అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న అరు లైన ఆయాలకు పదోన్నతి కల్పించిన తర్వాతనే మిగిలిన పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చే విధంగా ట్రేడ్ యూనియన్ తరుపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో యూనియన్ నేతలు బోడపాటి నాగజ్యోతి, మన్నెం కామేశ్వరి, బండారు కళ్యాణి పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారుడికి అభినందనలు

గుంటూరు(తూర్పు), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఇటీవల నెల్లూరులో అండర్- 15 విభాగంలో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ టోర్నీలో ప్రథమ స్థానంలో నిలిచిన నగరానికి చెందిన రోషన్‌ను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తాడిబోయిన సంపత్ కుమార్, సభ్యులు చేపర్తి హరికృష్ణ, కోచ్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ పరిధిలోని రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి

● జడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు ఆతుకూరి

గుంటూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): జోనల్ పరిధిలోని రైల్వే సమస్యల పరిష్కారానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు, ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ శాశ్వత గౌరవాధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు తెలిపారు. జిన్నాటవర్ సెంటర్‌లోని ఛాంబర్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. సెప్టెంబరు 3న సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో ఉన్నతాధికారులతో జడ్‌ఆర్‌యూసీసీ సమావేశం జరుగనున్నదని తెలిపారు. ప్రయాణికులు జోనల్ పరిధిలోని రైల్వే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానన్నారు. విలేకరుల సమావేశంలో చాంబర్ సభ్యులు గొల్లపూడి కాశీవెంకట రాంబాబు, వి.నాగిరెడ్డి, ఆతుకూరి నగేష్ ఉన్నారు.

మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం

గుంటూరు(తూర్పు), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): అభాగ్యుల జీవితాల్లో వెలుగుల నింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిస్సా అని అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ జాస్తి వీరాంజనేయులు, సేవాసదన్ అధ్యక్షుడు మిరియాల గోపికుమార్ కొనియాడారు. స్థానిక అమరావతి రోడ్డు, సేవాసదన్ కార్యాలయంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకల్లో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో మిరియాల ప్రసాదరావు, వెంకటస్వామి, కంబాల బాబురావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, శివప్రసాద్, అబ్దుల్‌ఖాదర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ట్రక్కులపై పరదాలు ఏర్పాటు చేయాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కంకర ట్రాన్స్‌పోర్టు వాహనాలు తప్పనిసరిగా నగర పరిధిలో రోడ్ల మీద కంకర పడకుండా ట్రక్‌లపై పరదాలు ఏర్పాటు చేసుకోవాలని, లేకుంటే రోడ్ల మీద పడిన రాళ్ల వలన వాహనాల రాకపోకలకు, పారిశుధ్య పనులకు తీవ్ర ఆటంకంగా ఉంటుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నల్లపాడు, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎన్జీఓ కాలనీ, ఏటి అగ్రహారం తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మీ, ఇన్‌చార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఈఈ కోటేశ్వరరావు, డీఈఈ, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయాన్ని తీర్చిదిద్దుతాం

గుంటూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): టీడీపీ జిల్లా కార్యాలయాన్ని రాబోయే రోజుల్లో మరింత అధునాతనంగా తీర్చిదిద్దుతామని టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కార్యాలయ స్థలానికి ఇచ్చిన లీజు గడువును 99 ఏళ్లకు పెంచిన ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.













నరసరావుపేట కోటప్పకొండ రోడ్డులో ఏర్పాటు చేసిన గణపతి మండపం



వినుకొండ : గణపతి మానవహారంగా ఏర్పడిన గీతాంజలి విద్యార్థులు


తెనాలి రైల్వే స్టేషన్ రోడ్డులో విక్రయిస్తున్న పూలు, దండలు


పొన్నూరు : విక్రయాలకు సిద్ధంగా ఉన్న మట్టి గణనాథులు

కొలువైన గణనాథులు

గణపతి మహోత్స వాలకు పల్లెలు, పట్టణాలు సిద్ధమయ్యాయి. చవితి ఉత్సవాలను ఉత్సాహంగా చేసుకునేందుకు భక్తులు భారీగా ఏర్పాట్లు చేశారు. గత ఏడాదికంటే అధికంగా ఈ ఏడు పెద్దసంఖ్యలో వినాయక మండపాలు వెలిశాయి. ఆయా మండపాల్లో వివిధ రూపాల్లోని భారీ వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. బుధవారం స్వామివార్లు భక్తుల నుంచి పూజలు అందుకునేందుకు సిద్ధమయ్యారు.

అమెరికన్ డైమండ్స్‌తో గణనాథుడు


సందర్శకులకు బహుమతులు కూడా

చిలకలూరిపేట, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో గోల్డెన్ యూత్ షరాఫ్ బజార్ వారి ఆధ్వర్యంలో 50 లక్షల అమెరికన్ డైమండ్స్ తో సుమారు రూ.10 లక్షల వ్యయంతో సర్వాంగ సుందరంగా గణనాథుని విగ్రహాన్ని వినాయక చవితి ఉత్సవాలకు సిద్ధం చేశారు. సుమారు 11 అడుగుల ఎత్తున హైదరాబాద్, కలకత్తా, తంజావూరు శిల్పులతో తయారు చేసిన విగ్రహాన్ని 15 రోజుల పాటు 9 మంది నైపుణ్యం గల కళాకారులు తీర్చిదిద్దారు. 30వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి పందిరిని సందర్శించే భక్తులకు బహుమతులు కూడా ఇస్తామని నిర్వాహకులు ప్రకటించారు. ప్రథమ బహుమతిగా మారుతి ఆల్టో కారు, ద్వితీయ బహుమతిగా ఎలక్ట్రికల్ బైకు, తృతీయ బహుమతిగా సాంసంగ్ ఫ్రిడ్జ్ అందచేస్తామని తెలిపారు. షరాఫ్ మర్చంట్స్, స్వర్ణకార సంఘం, మెయిన్ బజార్ వర్తక సంఘం వారి సహాయ సహకారాలతో భారీగా ఏర్పా ట్లు చేస్తున్నట్లు కన్వీనర్ పొట్టి వెంకటశివరత్నబాబు తెలి పారు.


నరసరావుపేట : క్లాత్ మార్కెట్ మండపంలోని భారీ గణపతి విగ్రహం


రేపల్లె : పాతపట్నంలో సిద్ధం చేసిన వినాయక విగ్రహం


గుంటూరు : యంగ్‌మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు



విద్యార్థి భవిష్యత్తుని ప్రశ్నార్థకం చేసిని ఇసుక లారీ

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఆ విద్యా ర్థి తల్లిదండ్రులది చిన్న టిఫిన్ సెంటర్. వాళ్ల పడుతున్న కష్టం చూస్తూ పెద్దయ్యాక కాలు కింద పెట్టకుండా చూసుకోవాలన్న తాపత్రయంతో కష్టప డి చదువుతూ చదువులో విశేష ప్రతిభ కనబరు స్తున్నాడు. తమ కలలు, ఆశలన్ని కుమారుడి పైనే పెట్టుకొని జీవనం సాగిస్తున్న ఆ తల్లిదండ్రులు గుండెపగిలిపోయే సమాచారం వినాల్సి వచ్చింది. పాఠశాలకు వెళ్లి ఇంటికి వస్తున్న తమ కుమారుడిని ఇసుక లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారని తెలియడంతో ఆ క్షణం నుంచి వాళ్ల పడుతున్న బాధ వర్ణనాతీతం. రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుమారుడిని ఆస్పత్రిలో చేర్పించగా ఒక కాలుని పూర్తిగా తొలగించాలని వైద్యులు చెప్పడంతో గుండె ఆగినంత పని అయింది. అయినప్పటికీ మరో ప్రత్యామ్నాయం లేకపోవడంతో అంగీకరించి తనయుడికి వైద్యం చేయిస్తున్నారు. సోమవారం రాత్రి గుంటూరు శివారు గోరంట్లలోని పంచాయతీ ఆఫీసు రోడ్డులో స్కూలు నుంచి ఇంటికి వెళుతున్న తాడేపల్లి మోహన్‌సాయి శ్రీ చరణ్‌ని ఇసుక లారీ మితిమీరిన వేగంతో వచ్చి ఢీకొన్నది. ఆ వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడని విద్యార్థి తండ్రి శ్రీనివాస్ ఆరోపించారు. ప్రమాదంలో తమ కుమారుడి ఎడమ కాలుని పూర్తిగా తొలగించారని, దాంతో 14 ఏళ్ల వయస్సులోనే దివ్యాంగుడిగా మారా డన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తున్న తమ కుటుంబం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని శ్రీనివాస్ గుండెలవిసేలా విలపిస్తున్నారు. కుమారుడి వైద్యఖర్చులకు కూడా భరించలేని స్థితిలో ఉన్న శ్రీనివాస్ సాయం కోసం ఎదురు చూస్తున్నారు. దాతలు శ్రీనివాస్ ఫోన్ నంబరు 63048 05670 సంప్రదించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మోహన్ సాయి శ్రీచరణ్

ఉపాధి అవినీతిమయం

ప్రజావేదికలో వెలుగుచూసిన అక్రమాలు

ప్రత్తిపాడు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామంలోనే లేని వారు పనులు చేసినట్లు, మస్టర్ లేకుండానే నగదు డ్రా, పొంతన లేని సంతకాలు, రికార్డుల్లో కొట్టివేతలు, పేర్ల దిద్దట్లు, కొలతల్లో తేడా, ఒకే పని రెండు మూడు గ్రామాల్లో చేసినట్లు చూపడం.. తదితరాలతో ఉపాధి పనులు అవినీతిమయంగా మారాయి. డ్వామా పీడీ శివశంకర్ అధ్యక్షతన ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఉపాధి అక్రమాలు అనేకం వెలుగుచూశాయి. గ్రామాల వారీగా ఆడిట్ బృందం చేసిన సామాజిక తని ఖీ వివరాలను చదివి వినిపించారు. దాదాపు అన్ని గ్రామాలలో అవినీతి జరిగిన ట్లు తేటతెల్లమైంది. ఈ అక్రమాల్లో టెక్నికల్ అసిస్టెంట్ల పాత్ర అధికంగా ఉందని తేల్చారు. పాతమల్లాయపాలెంలో నివాసం ఉండని కుటుంబాలు నెలల తరబడి పనులకు వచ్చినట్లు చూపి రూ.లక్షలు దండుకున్నారు. ఒకే ఇంటిలో వేర్వేరుగా ముగ్గురికి జాబ్ కార్డులు ఇచ్చినట్లు తేలింది. విద్యార్థికి జాబ్ కార్డు ఇచ్చినట్లు ఆడి ట్ బృందం స్పష్టం చేసింది. ప్రత్తిపాడులో చేసిన పనికి తిక్కిరెడ్డిపాలెం పంచా యతీలో కూడా చేసినట్లు చూపి డబ్బులు డ్రా చేశారు. మరి కొన్ని గ్రామాలలో కూడా జరిగాయి. కొన్ని పనులకు సంబంధించి పీడీ విచారణకు ఆదేశించారు.


టీఏ వలిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పీడీ శివశంకర్

పీడీ ఎదుట సిబ్బంది వాదులాట

ప్రత్తిపాడు పంచాయతీ పరిధిలో జరిగిన పని విషయంలో పీడీ ఎదుటే సిబ్బం ది ఆడిట్ బృందంతో వాదులాటకు దిగారు. మీరు రండి పని చూపిస్తామని ఆడిట్ బృందం సభ్యులు అన్నారు. ఒకానొక దశలో పీడీతోనూ టీఏలు వాదనకు దిగారు. ఉద్యోగం చేయాలంటే బుద్ధిగా చేయాలని, టెక్నికల్‌గా మీరు చేయాల్సిన పని చే యకుండా ఇక్కడ వాదనలు ఏమిటంటూ పీడీ వారిపై మండిపడ్డారు. హరికథలు చెప్పవద్దని టీఏ వలిని మందలించారు. ఉపాధిహామీలో ఇంత దారుణమైన త ప్పులు నేను చూడలేదంటూ పీడీ అసహనం వ్యక్తం చేశారు. ఇక నుంచి పనులను ప్రత్యేకంగా పరిశీలించాలని ఎంపీడీవో శివపార్వతికి పీడీ సూచించారు. వచ్చే ఏడా ది జరిగే సోషల్ ఆడిట్‌లో తప్పులు దొరికితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చే స్తామన్నారు.

దివ్యాంగుల దీనగాథ

పింఛన్లు కోల్పోయిన అర్హులు
శాపంగా మారిన సదరం పునఃపరిశీలన
తీవ్ర వైకల్యం ఉన్నవారికీ తప్పని అనర్హత వేటు

-(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

- **గుంటూరుకు చెందిన పూర్తి వైకల్యంతో ఉన్న కేతావత్ సక్రూనా యక్ పూర్తి వైకల్యంతో నడవలేని పరిస్థితిలో ఉన్నాడు. గత ప్రభుత్వంలో అతడికి 90 శాతం వైకల్యం ఉందని తేలింది. తాజా సర్వేలో 40 శాతం కూడా వైకల్యం లేనట్లు తేల్చి పింఛను ఆపేశారు. రెండు కాళ్లూ పనిచేయని ఆ దివ్యాంగుడు రోడ్డున పడ్డాడు.**
- **పల్నాడు జిల్లా అచ్చంపేటకు చెందిన కొమరాల రూఫస్ పుట్టుకతోనే మనో వైకల్యం ఉంది. అయితే అధికారుల బృం దం తాజా పరిశీలనలో 35 శాతంలోపు వైకల్యం ఉన్నట్లు తేల్చి పింఛను ఆపేసింది.**

ఇలా చెప్పుకుంటూ పోతే ఉమ్మడి గుం టూరు జిల్లావ్యాప్తంగా పింఛను కోల్పోయి బతుకుకు భరోసా లేకుండా పోయిన అభా గ్యులు వందల్లో ఉన్నారు. వచ్చే నెల నుంచి పింఛను ఆగిపోతుందన్న వార్త వారిని తీవ్ర కలవరానికి గురిచేస్తోంది. దీంతో వారంతా సంబంధిత అధికారుల వద్దకు పరుగులు పెడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అనర్హులు అనేకమంది తప్పుడు ధృవపత్రాలతో దివ్యాంగ పింఛన్లు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వారిని తొలగించడం కోసం దివ్యాంగుల వైకల్య స్థాయిని పునః పరిశీలన చేపట్టింది. అయితే ఇది అర్హులైన ఎందరో దివ్యాంగులకు ఊహించని శాపంగా పరిణమించింది. అక్రమంగా పింఛన్లు పొందుతున్న అనర్హులను ఏరివేయడం పేరుతో మొదలైన ఈ ప్రక్రియ అనేక మంది అర్హులు కూడా అనర్హత బారిన పడ్డారు.


పింఛను రద్దు చేశారని చెబుతున్న బాధితుడు సక్రూనాయక్

ఎనిమిది నెలల పరిశీలన అబాసుపాలు

దివ్యాంగ పింఛన్లలో అనర్హులను ఏరివే యడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది నెలలపాటు కసరత్తు చేసింది. అందుకోసం ఆర్థోపెడిక్, జనరల్ ఫిజిషియన్, సంబంధిత ఏరియా వైద్య అధికారి సభ్యులుగా, వీరికి సహాయకుడిగా ఒక డిజిటల్ అసిస్టెంటుతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దివ్యాంగుల వైకల్యాన్ని పరీక్షిం చింది. ఈ బృందం ఇచ్చిన సదరం సర్టిఫికె ట్లలో భారీగా తప్పులు వెలుగుచూస్తు న్నాయి. అర్హుల తొలగింపు విషయంలో ఆయా బాధితుల నుంచే కాకుండా చుట్టుపక్కల వారి నుంచి కూడా అసహనం వ్యక్తమవుతోంది.

దిద్దుబాటు చర్యల్లో ప్రభుత్వం?

దివ్యాంగ పింఛన్ల తొలగింపు విష యంలో వెల్లువెత్తుతున్న జనాగ్రహాన్ని కూటమి ప్రభుత్వం గ్రహించినట్లుగానే కనిపిస్తోంది. సెప్టెంబరు నుంచి పింఛ న్లు ఆపేయాలని తొలుత అధికారులకు ఆదేశా లు జారీ చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఒక అడు గు వెనక్కి వేసినట్లు తెలుస్తోంది. సెప్టెంబరు పింఛను ఆపకుండా యథావిధిగా అందించా లని సూచించినట్లు తెలుస్తోంది. అయితే ఇది సెప్టెంబరు నెలకే వర్తిస్తుందా.. తిరిగి పునఃపరిశీలన ప్రక్రియ కొనసాగించే వరకూ కొన సాగుతుందా అన్నది కాలమే తేల్చాలి.

వైకల్యం లేదని తేల్చారు..

నాకు రెండు చేతులు పనిచేయవు. 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం 64 శాతం వైకల్యం ఉన్నట్లుగా గుర్తించి సదరం సర్టిఫికెట్ ఇచ్చింది. ఆ సర్టిఫికెట్ ఆధారంగా రూ.6 వేలు పింఛను వస్తోంది. ఇప్పుడు 30 శాతం కంటే తక్కువ వైకల్యం ఉందని చెప్పి పింఛను ఆపేశారు.

-కసినబోయిన రాజేశ్, నల్లపాడు రోడ్డు, గుంటూరు



రాజధాని గ్రామాలకు మహర్దశ

మౌలిక సదుపాయాల కల్పనకు రూ 904 కోట్లు
డాక్యుమెంట్లలో అసైన్డ్ పదం తొలగింపు
బాబు నిర్ణయంతో ఆరువేల మంది రైతులకు లబ్ధి

(మంగళగిరి, ఆంధ్రజ్యోతి)

రాజధాని అమరావతి గ్రామాలకు మహర్దశ కలుగనుంది. రాజధాని గ్రామాల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలను కల్పించాలన్న అమ రావతి జేఏసీ ప్రతినిధుల కోరికను నెరవేర్చేం దుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. రాజధా నిలో ప్రస్తుతం వున్న 29 గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సీఆర్‌డీఏ నిధులు రూ. 904 కోట్లను మంజూరు చేసేందుకు 51వ సీఆ ర్‌డీఏ అథారిటీ సమావేశంలో తీర్మానాన్ని ఆ మోదించారు. దీంతోపాటు రాజధానిలో భూస మీకరణకు ఇచ్చిన అసైన్డ్‌భూముల తాలూకు రి టర్నబుల్ ప్లాట్ల కేటాయింపు డాక్యుమెంట్లలో అసైన్డ్ అనే పదాన్ని తొలగించాలన్న అమరావ తి జేఏసీ డిమాండ్‌పై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఇక మీదట అసైన్డ్ భూములకు సంబంధించిన రిట ర్నబుల్ డాక్యుమెంట్లలో అసైన్డ్ అనే పదాన్ని తొలగించాలని కూడ సీఆర్‌డీఏ అథారిటీ సమా వేశంలో నిర్ణయించారు. ఈ రెండు కీలక నిర్ణ యాలతో రాజధాని ప్రాంత రైతుల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.

రాజధాని అమరావతిలో నగర నిర్మాణం కో సం రూ వేలకోట్ల నిధులను ఖర్చు చేస్తున్నప్ప టికీ...రాజధానిలో ఇప్పటికే వున్న 29 గ్రామాల లో ఎటువంటి అభివృద్ధి పనులను చేపట్టడం లేదని రాజధాని రైతులు గత కొంతకాలంగా ఆ వేదన చెందుతున్నారు. గత పీరియడ్‌లో అంటే 2019కు ముందు తుళ్లూరులోనూ, వెంకటపా లెంలోనూ చెరువులను సుందరీకరించి బాగా అభివృద్ధి చేశారు. అలాగే వెంకటపాలెం ఊళ్లో నుంచి తుళ్లూరు-మంగళగిరి ఆర్‌అండ్‌బీ రహ దారి వరకు వున్న రోడ్డుకు ఇరువైపులా పూల మొక్కలతో అందంగా అభివృద్ధి చేశారు. ఈ ద ఫా అంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వ చ్చిన ఈ 15 మాసాల్లో గతంలో మాదిరి రాజ ధాని గ్రామాల్లో ఏతరహా అభివృద్ధి పనులను చేపట్టలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజధాని గ్రామాల ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న దాదాపు 12, 13 రకాల సమస్యలను గత కొన్నాళ్లుగా అమరావతి జేఏసీ... ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తూ వచ్చింది. అందులో భాగంగా పది రో జుల క్రితం విజయవాడలోని ఏపీ సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో పురపాలకశాఖమంత్రి పి నారాయణ సమక్షంలో సీఆర్‌డీఏ అధికారుల తో అమరావతి జేఏసీ ప్రతినిధులు సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఆయా అంశాల ను లేవనెత్తారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబా బు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే రాజధా ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పిం చేందుకు గ్రీన్‌సిగ్నల్‌ను ఇచ్చారు. దీంతో రూ. 904 కోట్లను యుద్ధప్రాతిపదికన విడుదల చే సేందుకు సీఆర్‌డీఏ నిర్ణయించింది.

రాజధానిలోని 29 గ్రామాలలో మౌలిక స దుపాయాల కోసం మంజూరు చేసిన రూ. 904 కోట్లకు టెండర్లను పిలిచి సంబంధిత పనుల న్నింటిని ప్రారంభిస్తారు. ఈ నిధుల్లో తాగునీటి పథకాల కోసం రూ. 64.35 కోట్లు, రాజధాని గ్రా మాల్లో ఆర్‌లైడీ వున్న రహదారుల అభివృద్ధికి రూ. 339.04 కోట్లు, మురుగునీటి శుద్ధిచేసే ప్లాంట్ల ఏర్పాటు నిమిత్తం రూ. 110.72 కోట్లు, వీధి దీపాల ఏర్పాటు కోసం రూ. 12.25 కోట్లను ఖర్చు చేయనున్నారు. మిగిలిన రూ. 377.64 కో ట్లను వివిధ రకాల టాక్స్ చెల్లింపులు, ఏడెళ్లపా టు సంబంధిత అభివృద్ధి పనులను నిర్వహిం చేందుకుగాను వినియోగిస్తారు. వీటితోపాటు రాజధాని అమరావతిలో ప్రస్తుతం చేపట్టిన అ భివృద్ధి పనులకు తోడు... రాజధానిలో వినియో గిస్తున్న నీటిని శుద్ధి చేసేందుకు కొత్తగా నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాలని సీఆర్‌డీఏ నిర్ణయించింది. ఇందుకుగాను రూ. 787.59 కోట్ల ను కేటాయిస్తూ సీఆర్‌డీఏ అథారిటీ సమావేశం లో తీర్మానించారు. ఈ నిధుల్లో మొదటి దశ ప్యాకేజి కింద రూ. 411 కోట్లు, రెండో దశ ప్యాకే జి కింద రూ. 376.59 కోట్లను ఖర్చు చేసేలా ప్రణాళికను రూపొందించారు.

ప్రత్యేకించి రాజధాని అమరావతిలో సుమా రు నాలుగున్నర వేల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములను రైతులు భూ సమీకరణకింద సీఆ ర్‌డీఏకు ఇచ్చారు. అయితే వీటికి ప్రభుత్వం ప ట్టా భూములకన్నా కొంత తక్కువ ప్యాకేజిని ఇ స్తుంది. భూసమీకరణ కింద తీసుకున్న పట్టా, అసైన్డ్ భూములు అయినా...ప్రభుత్వం తిరిగి ఆ యా రైతులకిచ్చే రిటర్నబుల్ ప్లాట్ల స్వభావం మాత్రం అందరికీ ఒకేరీతిగా వుంటుంది. కానీ, అసైన్డ్ భూములకు సంబంధించి ఇచ్చే రిటర్న బుల్ ప్లాట్ల తాలూకు డాక్యుమెంట్లలో అసైన్డ్ అనే పదాన్ని ఉదహరిస్తున్న కారణంగా కొనుగో లుదారులు ఆయా ప్లాట్లను తక్కువ ధరలకు అడుగుతున్నారు. దీంతో తాము ఆర్థికంగా నష్ట పోతున్నామని అసైన్డ్ రైతులు చాలా కాలం గా ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్యను ప లు దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు సాను కూలంగా స్పందించి డాక్యుమెంట్లలో అసైన్డ్ అనే పదాన్ని ఉపసంహరించుకునేలా నిర్ణయా న్ని వెలువరించారు. దీంతో సుమారు ఆరు వే లమంది వరకు వున్న అసైన్డ్ రైతులకు లా భం చేకూరనుంది.


రాయపూడిలో కృష్ణానది ఒడ్డున రూ.వంద కోట్లతో నిర్మించిన కృష్ణా జలాలను శుద్ధి చేసే ఫిల్టర్ హౌస్


తుళ్లూరులో 2018లో అభివృద్ధి చేసిన చెరువు

నదిలో పడవలపై నిషేధం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కొల్లూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా నదిలో వరద ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు పడవలపై ప్రయాణికుల రాకపోకలు నిషేధించినట్లు తహసీల్దార్ బీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రజ్యోతిలో అటు ఇటు అయితే జీవితం ఎటో అనే శీర్షిక ప్రచురితం కావడంతో తహసీల్దార్ స్పందించారు. మండల పరిధిలోని గాజుల్లంకలోని పుష్కరఘాట్ వద్దకు వెళ్లి అక్కడ పడవల నిర్వాహకులైన మత్స్యకారులతో మాట్లాడారు. కృష్ణానదిలో వరద ప్రవాహం ఉధృతంగా ఉండగా గాజుల్లంక-శ్రీకాకుళం మధ్య పడవల ద్వారా ప్రయాణికులను ఎందుకు చేరవేస్తున్నారని నిలదీశారు. ప్రమాదం చోటు చేసుకుంటే ఎవరు బాధ్యత వహిస్తారని, లైఫ్ జాకెట్లు, ట్యూబ్‌లు లేకుండా పడవ ప్రయాణాలు చేయడం సరికాదని మందలించారు. ఇకపై కృష్ణానదిలో పడవల ద్వారా ప్రయాణికులను దాటిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పడవల లైసెన్స్‌లు కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. తహసీల్దార్ వెంట ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, మత్స్య శాఖ గ్రామ అధికారి, వీఆర్వో, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


పడవ ప్రయాణంపై మత్స్యకారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

రేపల్లె ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి ప్రయాణం పునరుద్ధరణ

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో వర్కులు కారణంగా చర్లపల్లి వరకే ప్రయాణించి ఆగిపోతున్న రేపల్లె ఎక్స్‌ప్రెస్‌ని తిరిగి సెప్టెంబరు 10వ తేదీ నుంచి పాత కాల మానపట్టిక ప్రకారం ప్రయాణించ నుంది. నంబరు. 17645 సికింద్రాబాద్ - రేపల్లె ఎక్స్‌ప్రెస్ నిత్యం మధ్యాహ్నం 12.40కి బయలుదేరుతుంది. నంబరు. 17646 రేపల్లె - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 3.55కి సికింద్రాబాద్ చేరు కొంటుందని సీపీఆర్వో ఏ శ్రీధర్ తెలిపారు.

పేరు మార్చి.. ఏమారుస్తున్నారు



● నార్త్ ఈస్టు పోయే... అమరావతి నేషనల్ లారీ ఓనర్స్ వచ్చే ● మళ్లీ భయపడిపోతున్న మిర్చి ఎగుమతిదారులు ● కొత్త అసోసియేషన్ వెనక గతంలోని వ్యక్తులున్నారని అనుమానాలు ● అసోసియేషన్‌కి, లారీ కిరాయిలకు సంబంధం ఏమిటని ప్రశ్నలు ● సీఎం చంద్రబాబు ఆదేశాలు పాటించాలని కోరుతున్న ట్రేడర్లు

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఈశాన్య రాష్ట్రాలు, బంగ్లాదేశ్‌కు మిర్చి ఎగుమతులను దెబ్బతీసిన నార్త్ ఈస్టు లారీ ఓనర్స్ అసోసి యేషన్ పీడ సీఎం చంద్రబాబు కఠినమైన ఆదేశాలుతో తొలగిపోయింది. ఆ అసోసియేషన్ ఇప్పటికే మూత పడగా మళ్లీ ఇప్పుడు కొత్తగా మరో సంఘం పుట్టుకొచ్చింది. పేరు మార్చుకొని శ్రీ అమరావతి నేషనల్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌గా కొంతమంది వ్యక్తులు తమని తాము పరిచయం చేసుకొంటూ ది గుంటూరు చిల్లీస్ ఎక్స్‌పోర్ట్స్ అసోసియేషన్‌కు లేఖ రాయడం మిర్చి ట్రేడ్‌లో చర్చనీయాంశంగా మారింది. కొత్తగా లారీ యజమానులు ఎవరూ రాలేదని, పాత వాళ్లే వేరే పేరుతో మెల్లమెల్లగా వచ్చి ఏకు మేకుగా మారి మళ్లీ ఏకచత్రాధిపత్యం వహించాలని చూస్తున్నారన్న అనుమానాలను ఎగుమతిదారులు వ్యక్తపరుస్తున్నారు.

గుంటూరు నుంచి నిత్యం ఈశాన్య రాష్ట్రాలకు మిర్చి ఎగుమతులు వెళుతుంటాయి. దీనిని అవకాశంగా చేసుకొన్న కొందరు వైసీపీ నాయకులు నార్త్ ఈస్టు లారీ ఓనర్స్ అసోసియేషన్ అని స్థాపించి విపరీతంగా కిరాయిలు వసూలు చేశారు. దాంతో మిర్చి ఎగుమతిదారులు బెంబేలెత్తిపోయారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలతో పోల్చితే దాదాపుగా ఇక్కడ లారీ కిరాయి రూ. 30 వేలకు పైగా అధికంగా ఉండటంతో మిర్చి వ్యాపారం తెలంగాణలోని ఖమ్మం జిల్లాకు కదిలిపోయింది. ఒకదశలో ఈశాన్య రాష్ట్రాలకు మిర్చి లారీ ఎక్స్‌పోర్టుకు పెట్టాలంటేనే వ్యాపారస్థులు భయపడిపోయారు. ఇందుకు కారణం అసోసియేషన్‌కు సంబంధం లేకుండా వేరే ఎవరైనా లారీ మాట్లాడుకొంటే సంఘం ముసుగులో రౌడీలు వచ్చి అడ్డుకునేవారు. లారీ టైర్లు కోసేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు.

ఈ విషయం గత ఏడాది సీఎం చంద్రబాబుకు ఇక్కడి వ్యాపారస్థులు నివేదించడంతో ఆయన వెంటనే స్పందించి డీజీపీకి ఆదేశాలు ఇచ్చారు. వ్యాపారస్థుల అభీష్టం మేరకు లారీలు కిరాయికి పెట్టుకునే వాతావరణం కల్పించాలని, ఎవరైనా అడ్డుపడితే కఠినమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దాంతో ఇక్కడి పోలీసులు కఠినంగా వ్యవహరించారు. లారీని కిరాయికి పెట్టుకునే విషయంలో వ్యాపారస్థులకు స్వేచ్ఛ కల్పించారు. ఈ కారణంగా ఖమ్మం జిల్లాకు తరలిపోయిన మిర్చి బిజినెస్‌లో చాలావరకు మళ్లీ వెనక్కు వచ్చేసింది. మరోవైపు వ్యాపరస్థులు ధర కూడా పెంచడంతో రైతుకు ప్రస్తుతం క్వింటాల్‌కు రూ. 14,500 వరకు లభిస్తున్నది.

కాగా శ్రీ అమరావతి నేషనల్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో ఒక లేఖని ది గుంటూరు చిల్లీస్ ఎక్స్‌పోర్ట్స్ అసోసియేషన్‌కు పంపించారు. అందులో అసోసియేషన్ లారీకి లోడింగ్ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తాము నిర్ణీత సమయానికి, నాణ్యమైన సేవలతో మిర్చిని రవాణ చేస్తామని చెబుతూ ప్రతీ రోజు లోడింగ్ పనులు తమ సంఘం లారీలకు కల్పించాలని కోరారు. న్యాయమైన పోటీ ధరలతో రవాణ సేవలు అందిస్తామని ప్రతిపాదించారు. చిల్లీస్ అసోసియేషన్‌తో చర్చించిన తర్వాత కిరాయి నిర్ణయిస్తామంటూ సహకరించాలని కోరారు. అయితే వ్యాపారస్థులు మాత్రం సాఫీగా సాగిపోతున్న కిరాయిల విషయంలో మళ్లీ అసోసియేషన్ పేరు ప్రస్తావన తీసుకురావడం సరికాదని చెబుతున్నారు. ఏమైనా అడ్డు చెబితే తాము నేరుగా సీఎంని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు.

డేటా ఆధారిత పాలనకే పంచాయతీ అభివృద్ధి సూచిక

● జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ క్రిస్టీనా, సీఈఓ జ్యోతి బసు, డీపీఓ సాయికుమార్

గుంటూరు సిటీ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల అభివృద్ధి పురోగతిని అంచనా వేయడానికి, డేటా ఆధారిత పాలనను ప్రోత్సహించడానికి పంచాయతీ అభివృద్ధి సూచిక దోహదపడుతుందని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా పరిషత్‌లో పంచాయతీ అభివృద్ధి సూచికపై జడ్పీటీసీలు, మండల పరిషత్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి ప్రసంగించారు. జాతీయ స్థాయిలో ఉన్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానం చేయడానికి పంచాయతీ అభివృద్ధి సూచిక వ్యూహాత్మక సాధనంగా పనిచేస్తుందని చైర్‌పర్సన్ అన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ వీర్ల జ్యోతిబసు మాట్లాడుతూ పంచాయతీ స్థాయిలో 9 స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల థీములపై పురోగతిని కొలిచి, లోపాలను గుర్తించటంలో పంచాయతీ అభివృద్ధి సూచిక కీలకంగా ఉంటుందని అన్నారు. ఈ విధానం వల్ల పంచాయతీల పనితీరును గ్రేడ్ల రూపంలో చూపించి, వాటికి బాధ్యత ఉండేలా చేస్తుందని, తద్వారా పారదర్శకత పెరగటంతో పాటు ప్రజలకు స్పష్టత ఉంటుందని అన్నారు. డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి బీవీఎస్ సాయి కుమార్, బాపట్ల ఈటీసీ కేంద్రం నుంచి శ్రీనివాసరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుల సత్కారానికి దరఖాస్తుల ఆహ్వానం


శతాధిక వృద్ధుల సత్కారం కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చల్లా హరికుమార్, ట్రస్టీలు

విజయవాడ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శతాధిక వృద్ధులకు సత్కారం నిర్వహించనున్నట్టు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చల్లా హరికుమార్ పేర్కొన్నారు. మంగళవారం దుర్గాపురం విజయ్ నర్సింగ్ కళాశాలలో శతాధిక వృద్ధుల సత్కారం కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన నూరేళ్లు పూర్తిచేసుకున్న వయోవృద్ధులను గుర్తించి వారినందరినీ ఒకే వేదికపై ఉంచి ప్రముఖుల చేతులమీదుగా సత్కరించనున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 12 సార్లు 17 మంది శతాధిక వృద్ధులను గుర్తించి సత్కారం చేశామన్నారు. నూరేళ్లు పూర్తిచేసుకున్న వారు వచ్చేనెల 10లోపు వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో స్వయంగా కానీ, 9848111138, 9347572766 ఫోన్ నంబర్లలో కానీ నమోదు చేయించుకోవాలని కోరారు. శతాధిక వృద్ధుల సత్కారం ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ట్రస్టీలు తట్టి అర్జున రావు, అమరా ఉమామహేశ్వరరావు, కే మధుసూదనరావు, పీ లక్ష్మీ నరసింహరావు, వెంకటేష్ గోదావరి పాల్గొన్నారు.

14 క్రస్ట్‌గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల



విజయపురిసౌత్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో మంగళవారం ప్రాజెక్ట్ అధికారులు 14 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటి ని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటి మట్టం 585.90 అడుగులు ఉంది. ఇది 300.03 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9387 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 8807 క్యూసెక్కులు, ప్రధా న జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,739 క్యూసెక్కులు, 14 క్రస్ట్‌గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,07,338 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్ గా 1,61,971 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో వాటర్‌గా 1,61,971 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

టెయిల్‌పాండ్ నుంచి 1,32,556 క్యూసెక్కుల నీరు విడుదల

రెంటచింతల,ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) :సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి దిగువన వున్న పులిచింతలకు 9 రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా 1,32,556 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ,ఈఈలు సుబ్రహ్మణ్యం,నాగరాజులు చెప్పారు.ప్రాజెక్టుకున్న 20 గేట్లకుగాను 8 గేట్లను 3 మీటర్లు,1 గేట్‌ను 1.5 మీటర్ల మేర ఎత్తామన్నారు. ఎగువన వున్న సాగర్ నుంచి 1,41,077 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు.ప్రస్తుతం రిజర్వాయర్‌లో 75.45 మీటర్ల మేర నీరుండగా ఈ నీరు 7.011 టీఎంసీలకు సమానమన్నారు.విద్యుదుత్పత్తిని రెండు యూనిట్ల ద్వారా ప్రారంభించామని మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు 35.0 మెగావాట్ల కరెంట్ తయారైందన్నారు.


టెయిల్‌పాండ్ నుంచి 9 క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న కృష్ణమ్మ

బార్ లైసెన్సు.. సైలెన్స్

(7వ పేజీ తరువాయి)

వీటిని బేరీజు వేసుకున్న వ్యాపారులు, ఆర్థికంగా భారమని తలచి దరఖాస్తులకు ముందుకు రాలేదని తెలుస్తోంది. పైగా మద్యం షాపులకు పర్మిట్ రూంలకు అనుమతి ఇవ్వడంతో వ్యాపారం సాగదని వ్యాపారులు బార్లకు దరఖాస్తు చేయడానికి ఆసక్తి చూపలేదన్న వాదన వినిపిస్తోంది. జిల్లాల్లో ఎక్కువగా వైసీపీకి చెందిన వ్యాపారులు బార్లు నిర్వహిస్తుండగా ప్రస్తుతం వారు తిరిగి ఆ వ్యాపారానికి ముందుకురానట్లు సమాచారం. టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన వ్యాపారులు మాత్రమే అక్కడక్కడ దరఖాస్తులు దాఖలు చేసినట్లు తెలిసింది. వచ్చే నెల 1 నుంచి నూతన బార్ పాలసీ అమల్లోకి వస్తుందని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. బార్ దరఖాస్తులకు వచ్చిన స్పందన మాత్రం అత్యంత తీసికట్టుగా ఉండడంతో ఈ నెల 29 వరకు గడువు పెంచింది. అప్పటికీ దరఖాస్తుల విషయంలో ఇదే రీతిలో స్పందన ఉంటే తదుపరి ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

- బాపట్ల జిల్లాలో 17 బార్లకు 68 దరఖాస్తులు రావాలి. అయితే 16 బార్లకు ఇంతవరకు స్పందనే లేదు. అద్దంకి పరిధిలోని ఓ బార్‌కు మాత్రం 5 దరఖాస్తులు వచ్చాయి. ఈ ఒక్క బార్‌కు లైసెన్స్ ఫీజు తక్కువగా రూ.35 లక్షలు కావడం వల్లే దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. జిల్లా కేంద్రమైన బాపట్లలోని ఓ బార్‌కు ఒక దరఖాస్తు వచ్చినట్లు ఎక్సైజ్‌శాఖ అధికారులు తెలిపారు
- పల్నాడు జిల్లాలో 49 బార్లలో 9 బార్లకు మాత్రమే 22 దరఖాస్తు వచ్చాయి. సత్తెనపల్లిలో మూడు బార్లకు 10, దాచేపల్లి, గురజా లలో ఒక్కో బార్‌కు నాలుగు చొప్పున దరఖాస్తులు వచ్చాయి. చిలకలూరిపేటలోని 10, పిడుగురాళ్లలో 6, మాచర్లలోని 4, వినుకొండలోని 6 బార్లకు ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాలేదు.

58,321 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 60,157 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 58,321 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 11,337 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	10000	14500
నెంబరు. 5	10000	13500
273	----	----
341	10000	15300
4884	----	----
సూపర్ 10	10000	13800
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15200
షార్క్-1	----	----
బ్యాడిగి 355	10000	14800
దేవనూరు డీలక్స్	10000	14000
ఆర్మూరు	9800	12000

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఏసీ కామన్ వెరైటీ		
334	10500	14000
నెంబరు. 5	10000	13600
273	----	----
341	11000	15400
4884	10000	13000
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15300
బ్యాడిగి 355	10000	14000
దేవనూర్ డీలక్స్	10500	13600
ఆర్మూరు	----	----
తాలుకాయలు	5000	7600

పీఎంవీబీఆర్‌వై ద్వారా యజమానులకు ఆర్థిక ఉపశమనం

● డీఆర్ఎం సుధేష్ణ సేన్


ఈపీఎఫ్‌వో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న డీఆర్ఎం సుధేష్ణ సేన్

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి విక్సిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకం ద్వారా కొత్త ఉద్యోగులను నియమించుకోవడానికి అవసరమైన ఆర్థిక ప్రయోజనాలను అందించడం ద్వారా నూతన ఉపాధి అవకాశాలను సృష్టించడానికి యజమానులను ప్రోత్సహించడమే లక్ష్యమని గుంటూరు రైల్వే డీఆర్ఎం సుధేష్ణ సేన్ అన్నారు. శుక్రవారం స్థానిక పట్టాభిపురంలోని రైల్‌వికాస్ భవన్‌లో ఈ స్కీమ్‌పై ఈపీఎఫ్‌వో సంస్థ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి పీఎఫ్ ఆఫీసు అసిస్టెంట్ కమిషనర్ పీ గోపాల్ సింగ్ అధ్యక్షత వహించారు. డీఆర్ఎం మాట్లాడుతూ పీఎంవీబీఆర్‌వై కింద కేంద్ర ప్రభుత్వం కొత్త ఉద్యోగులకు, యజమానులకు ప్రయోజనాలను నిర్దిష్ట కాలానికి చెల్లిస్తుందన్నారు. తద్వారా యజమానులపై ఆర్థికభారాన్ని తగ్గిస్తుందన్నారు. అలానే వివిధ రంగాల్లో ఉద్యోగాలకల్పనను ప్రోత్సహిస్తుందనఇ చెప్పారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల రైల్వే అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రముఖుల వినాయకచవితి శుభాకాంక్షలు

రేపల్లె, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి) : ప్రజలకు వినాయకచవితి సందర్భంగా విఘ్నాలు తొలగి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆకాంక్షించారు. తొలిపూజలు అందుకునే ఆదిదేవుడు సకల గణాలకు అధిపతి అయిన విఘ్నేశ్వరుడిని అనుగ్రహంతో విఘ్నాలు లేకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. మతసమరస్యాలను చాటిలే భక్తిశ్రద్ధలతో ఘనంగా వినాయకచవితి పండుగ నిర్వహించాలని కోరారు. పర్యావరణానికి హానిచేసే రసాయనక రంగులు ప్లాస్టాఫ్‌ప్యారీస్‌తో తయారచేసిన విగ్రమాలకు బదులుగా పర్యావరణాన్ని కాపాడే మట్టిగణపతులను పూజించాలని వారు కోరారు.

జూనియర్ ఇంటర్ విద్యార్థి అదృశ్యం


కాకాని తులసీరామ్ (ఫైల్)

గుంటూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక అరండల్‌పేట ఒకటో లైన్‌లో రైల్వేస్టేషన్ వద్ద పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం కొండలరాయునిపాలెం గ్రామా నికి చెందిన కాకాని తులసీరామ్ (17) అదృశ్యమయ్యాడు. తులసీరామ్ గుంటూరులోని ఓ కార్పొరేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ చిల్లీస్ రెస్టారెంట్ దగ్గరలోని హాస్టల్లో ఉంటున్నాడు. ఈ నెల 25న ఉదయం నుంచి కనిపించకుండా పోయినట్లు బాలుడు తండ్రి కాకాని శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రోజా లత తెలిపారు.

అత్తోటలో వృద్ధురాలిపై దుండగుల దాడి

కొల్లిపర, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అత్తోటలో వృద్ధురాలిపై దుండగులు దాడి చేసి సుమారు 12 సవర్ల నగలు అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అత్తోట గ్రామానికి చెందిన బొల్లిముంత బుల్లెమ్మ ఇంటిలో ఉండగా ఆమెపై దుండగులు దాడి చేసి బంగారు గొలుసు, గాజులు తీసుకుని పరార య్యారు. బుల్లెమ్మకు బలమైన గాయా లు అవ్వడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలుకున్న రూరల్ సీఐ ఉమేష్, ఎస్ఐ కోటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కానిస్టేబుల్‌పై ఉన్నతాధికారికి మహిళ ఫిర్యాదు

● ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ కానిస్టేబుల్ సెల్ఫీ వీడియో


ఏఆర్ కానిస్టేబుల్ షరీఫ్

మాచర్ల రూరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): తన పట్ల మాచర్ల రూరల్ పోలీస్‌స్టేషన్లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ షరీఫ్ అసభ్యంగా ప్రవర్తించాడంటూ పట్టణానికి చెందిన ఓ మహిళ జిల్లా పోలీసు శాఖ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో మనస్తాపం చెందిన కానిస్టేబుల్ షరీఫ్ మహిళ వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ మంగళవారం సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ సెల్ఫీ వీడియో కలకలం రేపుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. ఏఆర్ కానిస్టేబుల్ షరీఫ్ తన భార్యకు విడాకులిచ్చి పట్టణంలోని కొత్తపల్లి జంక్షన్లో గల ఓ టౌన్‌షిప్‌లో నివాసముంటున్న ఓ మహిళతో చనువుగా వ్యవహరిస్తున్నారు. సదరు మహిళ తన భర్తతో కలిసి తన వద్ద నుంచి భారీగా నగదు కాజేసి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు షరీఫ్ తన సెల్ఫీ వీడియోలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానంటూ తనను బెదిరించడమే కాకుండా పోలీసు శాఖ జిల్లా ఉన్నతాధికారిని కలిసి ఫిర్యాదు కూడా చేసినట్లు చెప్పారు. దీంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ షరీఫ్ సెల్ఫీ వీడియో చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ సంఘటనపై రూరల్ ఎస్ఐ సంధ్యారాణిని వివరణ కోరగా.. కానిస్టేబుల్ షరీఫ్ సెల్ఫీ వీడియోపై విచారణ జరుగుతుందని, నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు చెప్పారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	111, 119, 130
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

28 నుంచి జాతీయ స్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు

ప్రత్తిపాడు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నందమూరి తారక రామారావు మెమోరియల్ జాతీయ స్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీలు సీనియర్స్, జూనియర్స్, సబ్ జూనియర్ విభాగం, కేటగిరీ విభాగం, ఆరుపళ్లలోపు, 4 పళ్లలోపు, 2 పళ్ల లోపు, పాల పళ్ల విభాగాల్లో జరుగుతాయి.

పెదవడ్లపూడిలో ఎల్‌వోసీ చెక్కు అందజేత

మంగళగిరి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన మనునూరి గోపాలరావుకు మంత్రి నారా లోకేశ్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ లెటర్ ఆఫ్ క్రెడిట్ చెక్కును స్థానిక టీడీపీ నేతలు మంగళవారం లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించనప్పుడు సమావేశాలెందుకు ?

● మండల సర్వసభ్య సమావేశంలో గళమెత్తిన ప్రజాప్రతినిధులు



సమస్యలపై పంచాయతీరాజ్ ఏఈని ప్రశ్నిస్తున్న అన్నపర్రు ఎంపీటీసీ

పెదనందిపాడు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో సమస్యలు పరిష్కరించనప్పుడు సమావేశాలెందుకని మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు గళమెత్తారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా మధ్యాహ్నం 12.30కి కూడా ప్రారంభం కాలేదు. అరకొరగా అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి కార్యాలయం వెలుపలే వేచి ఉండి సమావేశం జరుగుతుందా లేదా అనే సందేహంలో పడ్డారు. దీంతో కార్యాలయ సిబ్బంది కోరం కోసం నానా అవస్థలు పడ్డారు. ఎట్టకేలకు ప్రజాప్రతినిధులకు ఫోన్ల ద్వారా సమాచారం ఇవ్వడంతో సమావేశానికి హాజరయ్యారు. కొంత మంది ప్రజాప్రతినిధులు మొక్కుబడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారే తప్ప గ్రామస్థాయిలో ఏఒక్క సమస్య పరిష్కరించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని శాఖల అధికారులు క్రింది స్థాయి సిబ్బందిని పంపించి ప్రగతి నివేదికలను చదివి వినిపించి మమ అనిపించారు. మరికొందరు ప్రజాప్రతినిధులు అయితే సమస్యలపై గళం వినిపించిన దాఖలాలు లేవు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమలపాకుల హెప్సీబా, ఎంపీడీవో లక్ష్మీదేవి, తహసీల్దార్ హేనాప్రియ, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు మంత్రి లోకేశ్ చేయూత

మంగళగిరి సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని పలువురు చిరువ్యాపారులకు మంత్రి నారా లోకేశ్ చేయూతనందించారు. మంగళగిరి పట్టణం, మండలానికి చెందిన పలువురికి బడ్డీ కొట్లు, టిఫిన్, తోపుడు బండ్లు, ఫ్లాట్‌ఫారం రిక్షాలను స్థానిక టీడీపీ నేతల ద్వారా మంగళవారం అందజేశారు. పట్టణంలోని 29వ వార్డుకు చెందిన షేక్ మస్తానీకి బడ్డీ కొట్టు, 3వ వార్డుకు చెందిన జంజనం లక్ష్మీ, భార్గవపేటకు చెందిన చింతక్రింది దుర్గారావు, ఆత్మకూరు గ్రామానికి చెందిన ఆకురాతి ఉమామేరికి టిఫిన్ బండ్లు, 19వ వార్డుకు చెందిన పందేటి వెంకటేశ్వరమ్మ, 30వ వార్డుకు చెందిన షైలా సాంబయ్యకు తోపుడు బండ్లు, 28వ వార్డుకు చెందిన మరగాని వెంకటేశ్వరరావుకు ఫ్లాట్‌ఫారం రిక్షాను అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి సహకరించిన మంత్రి లోకేశ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పడవల మహేశ్, షేక్ రియాజ్, పలువురు నేతలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకంలో రు.4.91లక్షల అవినీతి

పెదనందిపాడు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన ఉపాధిహామీ పథకం 18వ విడత సామాజిక తనిఖీల్లో మండలంలో రూ.4,91,251ల అవినీతి జరిగినట్లు ఎంపీడీవో లక్ష్మీదేవి మంగళవారం తెలిపారు. 17 గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన తనిఖీల్లో పనులు చేయకుండానే చేసినట్లు మస్టర్లు వేసి, నగదు జమచేశారని, కొలతల్లో వ్యత్యాసాలు ఉన్నాయని నివేదిక ఇచ్చారు. ఉన్నతాధికారులు దీనిపై ఆయా ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రికవరీ చేస్తామని, లేని పక్షంలో సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జాబ్ మేళాకు స్పందన

ఫిరంగిపురం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఫిరంగిపురంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన స్కిల్ డెవలప్‌మెంట్ నేతృత్వంలో జాబ్‌మేళాకు స్పందన లభించింది. ఈ మేళాకు 142 మంది యువత హాజరవ్వగా 54 మంది ఎంపికయ్యారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే సంజీవరావు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు వారంలోగా ఆయా కంపెనీల్లో చేరాల్సి ఉందన్నారు. మొత్తం 12 కంపెనీలు ఈ మేళాలో పాల్గొన్నాయన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు జాబ్ పత్రాలను పంపిణీ చేసిన టీడీపీ మండల అధ్యక్షుడు ఎం నరసింహారావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నారన్నారు.

రైతులకు రూ 1.61 లక్షలు బోనస్ పంపిణీ

ఫిరంగిపురం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కండ్రిక సంగం డెయిరీ పీఎంసీసీ పాల కేంద్రంలో 2024-25 ఆర్థిక ఏడాదికి గాను పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. మంగళవారం 39 మంది సభ్యులకు సంగం డెయిరీ నుంచి రూ. 69,099, పాల కేంద్రం నుంచి రూ.92,350, మొత్తం 1,61,449లను బోనస్ ఇచ్చినట్లు జోనల్ మేనేజర్ కే నరేష్ తెలిపారు.

స్వమిత్వ రీ సర్వేపై డీపీవో తనిఖీ

తుళ్లూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వమిత్వ రీ సర్వే 2025 కార్యక్రమంపై జిల్లా పంచాయతీ అధికారి మంగళవారం పెదపరిమిలో తనిఖీ నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఇళ్లు, స్థలాలు ఉన్న ప్రదేశాలను సర్వే చేసి యాజమానులను నిర్ధారించి, ఆధార్ కార్డుల మాదిరిగా యాజమాని కార్డును జారీ చేస్తారు. ఆ కార్డు ఆధారంగానే గ్రామ కంఠంలో ఉన్న ఇల్లు, స్థలాలపై బ్యాంకు రుణాలు ఇవ్వటం కాని, అమ్మకాలు కొనుగోళ్లు కానీ జరుగుతాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

తాడేపల్లి , ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మహానగర్ ఆధ్వర్యంలో వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్లో మంగళవారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై క్లబ్ పాస్ట్ గవర్నర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు భవిష్యత్ గురించి వారి కలలు సాకారం చేసుకునేందుకు ఎలా ఇష్టపడి, కష్టపడి ఉన్నతంగా ఎదగాలనే అంశాలపై పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైస్కూల్ హెచ్‌ఎం జోజప్ప అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు బహూకరించారు.

మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి

తాడికొండ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మట్టి వినాయక విగ్రహాలను పూజించటం వలన పర్యవరణానికి మేలు చేస్తాయని చలపతి విద్యాసంస్థల చైర్మన్ వై.వీ.ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం లాం చలపతి, మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. గుంటూరు, నిడుముక్కల, మోతడక గ్రామాల్లో విద్యార్థులు విగ్రహాలను పంపిణీ చేశారు.

ఎరువులు దొరకవని ఆందోళన వద్దు

వట్టిచెరుకూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : డీఏపీ, యూరియా కోసం రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉంచి పంపిణీ చేస్తున్నామని ఏవో చందోలు సునీత అన్నారు. మంగళవారం లేమల్లెపాడులోని రైతుసేవా కేంద్రం వద్ద రైతులకు యూరి యా పంపిణీ చేశారు.

● **కాకుమాను :** రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయాధికారి సుధాకర్ అన్నారు.

● **పెదనందిపాడు:** ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హేనాప్రియ హెచ్చరించారు. మన గ్రోమోర్ సెంటర్‌ను మంగళవారం ప్రత్యేక బృందం తనిఖీలు నిర్వహించారు.

● దుగ్గిరాలలోని సొసైటీతో పాటు, కేఆర్‌కొండూరులోని ప్రైవేటు ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రూ.1.86 లక్షల విలువైన పురుగుమందుల విక్రయాలు నిలిపివేయాలని ఆదేశించినట్లు ఏవో ఆర్ విజయబాబు తెలిపారు.

యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలి

● ఎస్పీ సతీష్‌కుమార్



మాట్లాడుతున్న ఎస్పీ

వట్టిచెరుకూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): యువత సమాజాన్ని నిర్దేశించే విధంగా ఎదగటంతో పాటు లక్ష్యాన్ని ఎంచుకొని అటు కన్న తల్లిదండ్రులను, ఉన్నత విద్యను అందించే కళాశాలకు పేరు, ప్రతిష్ఠలు తీసు కురావాలని ఎస్పీ సతీష్‌కుమార్ యువతకు పిలుపునిచ్చారు. మండలంలోని వింజనంపాడు గ్రామ పరిధిలోని కిట్స్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం తదితర అంశాల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత డ్రగ్స్ వాడకానికి దూరంగా ఉం డాలన్నారు. మత్తుకు బానిసలై వాటి కొనుగోలు కోసం అడ్డదారులు తొక్కుతూ చోరీలు, దారి దోపిడీలు వంటి కార్యక్రమాల్లో పాల్గొంటూ జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు, సెక్రటరీ కోయ శేఖర్, సౌత్ డివిజన్ డీఎస్పీ భానోదయ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్ బ్రాహ్మణిల వివాహ వార్షికోత్సవం



అన్నక్యాంటిన్ వద్ద కేకు కట్‌చేస్తున్న ఎంపీపీ జబీన్, శ్రీఅనిత, యార్డుచైర్మన్ ఝాన్సీరాణి

దుగ్గిరాల, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్య, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతుల 12వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా దుగ్గిరాలలో అన్నక్యాంటిన్ వద్ద టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అన్నక్యాంటీన్ వద్దకు వచ్చిన పేదలకు అదనంగా స్వీటు, ఇతర ఆహార పదార్థాలను వడ్డించారు. పార్టీ కార్యాలయంలో స్త్రీశక్తి మహిళల ఆధ్వర్యంలో కేకు కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

● మండల వైద్యాధికారి నీహా

కొల్లిపర, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులపై తగిన జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి నీహా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొమ్మువానిపాలెంలో వైద్యాధికారులు ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. వైద్యాధికారులు రోగులకు సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ సందర్భంగా నీహా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాచిచల్లార్చిన నీటిని త్రాగటం మంచిదన్నారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ సుమతి, ఏఎన్ఎంలు, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



సదరం సర్టిఫికెట్లు జారీ చేసిన అధికారులను తొలగించాలి

పొన్నూరు టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): వికలాంగ పెన్షన్ల కోసం లోపభూయిష్ఠంగా సదరం సర్టిఫికెట్లు జారీ చేసిన అధికారులను తొలగించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ మంగళవారం డిమాండ్ చేశారు. వికలాంగ పెన్షన్లను క్రమబద్ధీకరించే క్రమంలో తొలగింపులు మార్పుల జాబితా విడుదలైందన్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగ పెన్షన్లపై చర్చ నడుస్తున్న వేళ నిబంధనలకు విరుద్ధంగా పెన్షన్లు పొందుతున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ సదరం సర్టిఫికెట్లు ఇచ్చిన అధికారులను గుర్తించి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అందే దిలీప్ ప్రభుత్వాన్ని కోరారు.

పోలీసుల అదుపులో గంజాయి సేవిస్తున్న యువకులు

తెనాలి క్రైం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీరావుపేట యడ్లలింగయ్య కాలనీ పరిసరాలలో గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులను మంగళవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ యువకులు పూర్తి వివరాలు గతంలో వీరిపై ఏమైనా కేసులు ఉన్నాయా, వారి వద్ద ఉన్న గంజాయి వంటి వాటిపై పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

'రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తున్న పాలకులు'

కొల్లిపర, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): దేశపరిపాలనకు ఆలంబనగా ఉన్న రాజ్యాంగాన్ని పాలకులు విచ్ఛిన్నం చేస్తున్నట్లు సీఐటీయూ జిల్లా నాయకుడు భావన్నారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర ఆరి మండవారి కల్యాణ మండపంలో వివిధ రంగాల కార్మికులతో సీఐటీయూ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి సీఐటీయూ నాయకుడు ములకా శివసాంబిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భావన్నారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం మూలస్తంభాలైన ప్రజాస్వామ్యం, లౌకితత్వం, సామాజిక న్యాయం స్వావలంబన అంశాలకు నేడు పాలకుల నుంచే ప్రమాదం ఎదురైందన్నారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు శ్యామ్, కోటా చంద్రశేఖర్, జయప్రద, నిర్మలజ్యోతి, ఎం. రమేష్, కుర్రా శివలీల, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

పాల రైతులకు బోనస్ పంపిణీ

పొన్నూరు టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు వెల్లలూరు గాయం వారిపాలెం చేబ్రోలు మండలంలోని మంచిర్యాల గ్రామాల్లో మంగళవారం 294 మంది పాల రైతులకు బోనస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. సంగం పాలకవర్గ సభ్యులు బొర్రు రామారావు చేతుల మీదుగా రూ. 3.78 లక్షల బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామారావు మాట్లాడుతూ సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అనుక్షణం పాల రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డెయిరీ సూపర్వైజర్ ఉప్పాల సందీప్ కృష్ణ మర్రి బ్రహ్మారెడ్డి, రామకృష్ణ, ఎం.సుబ్బారెడ్డి, సీతారామయ్య పాల్గొన్నారు.

చవితి కోలాహలం

● కొనుగోలుదారులతో వీధులు కిటకిట ● మండపాలకు తరలి వెళ్లిన గణనాథులు



పొన్నూరు నుంచి చవితి వేడుకలకు తరలిస్తున్న గణనాథుడు

తెనాలి అర్బన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో వినాయక చవితి ఏర్పాట్లతో కోలాహలం నెలకొంది. పండుగ కోసం అవసరమైన వస్తువుల కొనుగోలుకు వచ్చిన వారితో పట్టణంలోని పలు ప్రాంతాలు మంగళవారం కిటకిటలాడాయి. మార్కెట్, మెయిన్‌రోడ్డు, శివాజీచౌక్, బోసురోడ్డు, చెంచుపేట, బస్టాండ్ రోడ్లు తదితర ప్రాంతాల్లో చవితి పూజలకు అవసరమైన 21 రకాల పత్రితో పాటు పూలు, పూజా ద్రవ్యాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన వారితో సందడి నెలకొంది. పట్టణంలోని పలు చోట్ల వినాయక మండపాలను ఏర్పాటు చేసి ఘనంగా అలంకరించారు. కూరగాయల మార్కెట్ వద్ద వినాయక మండపం ఏర్పాటు చేసి మార్కెట్ భవనాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండపాలు ఏర్పాటు చేసిన పలు రహదారుల్లో విద్యుత్ కాంతులతో అలరిస్తున్నాయి. రైల్వే స్టేషన్ రోడ్డులో పూల దుకాణాల్లో రద్దీ కనిపించింది. బుధవారం వినాయకుడికి ప్రసిద్ధి కావడంతో పండుగను ప్రీతిపాత్రంగా నిర్వహించేందుకు భారీ సంఖ్యలో ఏటా కన్నా వినాయక విగ్రహాల మండపాలు భక్తులు పోటీ పడి ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆరు గంటల నుంచి వర్షపు జల్లులు పడటంతో పత్రి కొనుగోళ్లకు అంతరాయం కలిగింది. ఆలయాల్లో కూడా గణేషునికి ప్రత్యేక పూజలు చేసేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. విజయవాడ రోడ్డులోని భారీ గణపతి విగ్రహం వద్ద, ప్రసిద్ధి చెందిన పాత శివాలయంలో రత్నగర్భ గణపతికి ప్రత్యేక పూజలు చేయనున్నారు.



చవితి వేడుకల సందర్భంగా విద్యుత్ కాంతులతో తెనాలి కూరగాయల మార్కెట్

పొన్నూరులో...

పొన్నూరు టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణనాథులను పూజించేందుకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 27వ తేదీన చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పొన్నూరు చేబ్రోలు మండలాల్లో చవితి మండపాలు సిద్ధమయ్యాయి. పొన్నూరు పట్టణంలోని పలుకూడళ్లలో ఇప్పటికే చవితి మండపాలను నిర్వాహకులు సిద్ధం చేశారు. ఏడాది చవితి మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడంతో నిర్వాహకుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇప్పటికే మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మండపాలను నిర్మాణం చేసి గణనాథులను ప్రతిష్ఠించేందుకు తరలింపు చర్యలు చేపడుతున్నారు. 5 అడుగుల ఎత్తు నుంచి 20 అడుగుల ఎత్తు వరకు ఉన్న గణనాథులను వివిధ రకాల ఆకృతుల్లో మండపాల్లో ప్రతిష్ఠించేందుకు ఏర్పాటులు జరిగాయి. పొన్నూరు పట్టణ శివారులోని జీబీసీ రోడ్డులోని సిద్ధి సిద్ధి వినాయక స్వామి ఆలయం చవితి వేడుకలను ముస్తాబయింది. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో వేంచేసి ఉన్న వినాయక ఆలయం, నిడుబ్రోలు లోని వినాయకుడి సెంటర్లో చవితి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.



తెనాలి మున్సిపల్ కార్యాలయం ఎదుట పండుగ వస్తువుల కొనుగోలుదారుల కోలాహలం

మట్టి గణాథులకు ప్రాధాన్యం....

వినాయక చవితి పర్వదినం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం మటి గణనాథులను పూజించాలని ప్రచారం నిర్వహించడంతో గృహాల్లో నిర్వహించే పూజలకు మట్టి గణనాధులను ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. పొన్నూరు పట్టణంలో మట్టి గణనాధుల విక్రయ స్టాల్స్‌కు ఆదరణ పెరిగింది. ఏడాది వినయాక చవితి పర్వదినం సందర్భంగా పూజ కోసం వినియోగించే వివిధ రకాల పత్రి, పండ్లు విక్రయాలు జోరుగా సాగాయి.

పర్యావరణ స్పృహ పెంపొందాలి: కమిషనర్



మట్టి విగ్రహాల పంపిణీ చేస్తున్న కమిషనర్ లక్ష్మీపతిరావు

తెనాలి అర్బన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ స్పృహ ప్రతి ఒక్కరిలో పెంపొందాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతిరావు కోరారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక ప్రతిమలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆనందంగా జరుపుకునే పండుగలు సమాజానికి హాని కలుగజేసే విధంగా ఉండకూడదన్నారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి వాటితో తయారు చేసిన విగ్రహాలు పూజలకు వాడటం వలన జలాలు కలుషితం అవుతాయని చెప్పారు. క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, ఈదర వెంకటపూర్ణచంద్, ఈదర శ్రీను, పావులూరి రాంబాబు, కన్నెగంటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రూరల్ మండలం కొలవరంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. గత 21 ఏళ్లుగా యూత్ ఈ సేవలు అందిస్తుందని అధ్యక్షుడు సతీష్ చెప్పారు. మారీసుపేటలోని ఎన్‌సీఆర్ఎన్ఎం హైస్కూల్‌లో మట్టితో వినాయక ప్రతిమలను విద్యార్థులు తయారు చేశారు. సహజ రంగులతో అలంకరించారు. హెచ్ఎం కరీముల్లా, సిఆర్‌పి శ్రీదేవి, సోమశేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మట్టి ప్రతిమల పంపిణీ

పొన్నూరు టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణనాథులను పూజించాలని మానవత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పిలుపునిచ్చారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని ఎన్టీరంగా విగ్రహం వద్ద మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 1100 వినాయక మట్టి ప్రతిమలు వ్రత పుస్తకాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మానవతా సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



వివాలో మట్టి వినాయకుడిని తయారు చేస్తున్న విద్యార్థులు

వివా విద్యార్థుల 'మట్టి గణపతి' తయారీ

పెదకాకాని, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): చిన్నారులలో పర్యావరణ అనుకూల ఆలోచనలను పెంపొందించేందుకు 'మట్టి వినాయకుని పూజిద్దాం! భూమాతను రక్షిద్దాం' అంటూ వివా ది స్కూల్ నందు విద్యార్థులకు మట్టిగణపతి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఉపాధ్యాయులు విగ్రహాల తయారీ విధానాన్ని విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 400 మంది విద్యార్థులు అందమైన వినాయక విగ్రహాలను తయారు చేశారు. నిర్ణీత సమయంలో ఆకర్షణీయ విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కెమికల్ రంగులతో తయారు చేసే విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, సంప్రదాయక మట్టి వినాయక విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో వివా డైరెక్టర్లు కే శ్రీనివాసరావు, ఎలేటి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సీహెచ్ సరళ, ఐబీ సంధానకర్త కె.మాధవి, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ సీహెచ్ సరళ, ఐబీ సంధానకర్త కె.మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రైతులకు ఎరువుల కొనుగోలు బిల్లులు అందజేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, తదితరులు

రైతులకు అందుబాటులో ఎరువులు

● డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు

పొన్నూరు టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): రైతులకు నష్టపోకుండా ఖరీఫ్ సీజన్లో అవసరమైన ఎరువులను సిద్ధం చేసినట్లు డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు తెలిపారు. మండల పరిధిలోని నారాకోడూరు డీసీఎంఎస్ కేంద్రాన్ని మంగళవారం చైర్మన్ హరిబాబు తనిఖీ చేవారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రైతుల నష్టపోకుండా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, కేంద్ర మంత్రి చంద్రశేఖర్ చొరవతో ఇప్పటికే బీజేపీ యూరియా కాంపెక్స్ ఎరువులను కొనుగోలు చేసిన అధిక మొత్తంలో రైతులకు సరఫరా చేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైతులు కావలసిన ఎరువులను ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అసత్య ప్రచారాలను నమ్మకుండా రైతులు తమ కావాల్సిన ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు షైలా వెంకట్రామరాజు, జనసేన మండల అధ్యక్షుడు చందు శ్రీరాములు, వెలగా పవన్, ఎండూరి అనిల్, వెలగా సాంబశివరావు, బండ్లమూడి జ్యోతి బాబు, రియాజ్, మండలనేని శ్రీను, పాలడుగు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

● ఐసీఆర్‌పీ మస్తాన్‌బీ



బీజామృతాన్ని తయారుచేస్తున్న ప్రకృతి వ్యవసాయాధికారులు

కొల్లిపర, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించటానికి అవకాశం ఉందని ఐసీఆర్‌పీ షేక్ మస్తాన్‌బీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మున్నంగిలో ప్రకృతి వ్యవసాయాధికారులు ప్రకృతి వ్యవసాయ సాగు విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బీజామృతం తయారు చేసే విధానాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మస్తాన్‌బీ మాట్లాడుతూ మున్నంగిలో కిచెన్ గార్డెన్ విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులకు ఇవ్వటానికి బీజామృతం కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

● తహసీల్దార్ జియావుల్ హక్



దుకాణంలో ఎరువుల నిల్వల రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ జియావుల్ హక్

పొన్నూరు టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఎరువులు కృత్రి కొరత సృష్టించి, బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జియావుల్ హక్ హెచ్చరించారు. పొన్నూరు పట్టణ, మండలంలోని ఎరువులు పురుగుమందుల దుకాణాల్లో మంగళవారం మండల స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని డీలర్లను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో అర్బన్ సీఐ వీరనాయక్, అర్బన్ రూరల్ ఎస్సైలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు: ఏవో ప్రియదర్శిని

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచినట్లు చేబ్రోలు వ్యవసాయ శాఖ అధికారి ప్రియదర్శిని తెలిపారు. మండల పరిధిలోని సుద్దపల్లి, శలపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పంట పొలాలను పరిశీలించిన అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏవో ప్రియదర్శిని మాట్లాడుతూ మండలంలో 6 వేల హెక్టార్లలో వివిధ రకాల పంట సాగు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 928 మెట్రిక్ టన్నుల యూరియా 300 మెట్రిక్ టన్నుల డీఏపీ సరఫరా చేసినట్లు చెప్పారు. రైతులకు కావలసిన ఎరువుల అందుబాటులో ఉంచామని రైతులు అపోహలు పడవద్దన్నారు.

మామిళ్లపల్లిలో ...

పొన్నూరు టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు మండలంలో ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలను సమృద్ధిగా ఉంచినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మామిళ్ళపల్లి ఆరమండ గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంట పొలాలను పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఏవో మాట్లాడుతూ వరి పైరులో ఇనపధాతు లోపం నివారణకు అన్నబేధి, నిమ్మ ఉప్పు పిచికారి చేయాలని సూచించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నగదు పడని వారి సంబంధిత రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాల్సిందిగా సూచించారు. ఎరువుల నిల్వలకు సంబంధించి ఇప్పటికే మండల స్థాయి అధికారులు అన్ని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువుల నిర్వహణ పరిశీలించినట్లు చెప్పారు. మండలంలో 630మెట్రిక్ టన్నుల యూరియా 292 మెట్రిక్ టన్నుల డీఏపీ అవసరమని అధికారులకు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. రైతులు నానో యూరియా, నానో డీఏపీ వినియోగించుకోవాలని సూచించారు.

అర్హత కలిగిన దివ్యాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని వినతి

పొన్నూరు టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): అర్హత కలిగిన దివ్యాంగుల పింఛన్లు తిరిగి మంజూరు చేయాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మురుగుల సాంబశివరావు కోరారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును కలిసి దివ్యాంగుల సంఘం నాయకులు నూర్ బాషా, అల్లా బాషా, పూజలరాజు, షేక్ బషీద్ బాబా, గోపి, రాంబాబు నాయక్, షేక్ బాబ్జి, తదితరులు వినతిపత్రం సమర్పించారు.

అధికార భాషా సంఘానికి గొప్పవారి పేరు పెట్టాలి

తెనాలి అర్బన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): అధికార భాషా సంఘానికి గొప్పవారు అయిన గిడుగు శ్రీరామమూర్తి, విశ్వనాథ సత్యనారాయణ పేరు పెట్టాలని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తమశర్మ కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

తెనాలి అర్బన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): సమాజ సేవకురాలు మదర్ థెరిస్సా జయంతి గంగానమ్మపేటలోని టీఎస్‌రావు హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. విద్యార్థుల కు వ్యాసరచన పోటీలు పెట్టి విజేతలకు బహుమతులు అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రామమోహనరావు, శరత్‌బాబు, సుభాష్ చంద్రబోస్, పాల్‌ప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపు కో-ఆపరేటివ్ బ్యాంకు 57వ శాఖ ప్రారంభం

తెనాలి అర్బన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 28న విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు 57వ శాఖను ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ ఆర్‌కే మహన ప్రారంభిస్తారని బ్యాంకు చైర్మన్ సత్యనారాయణమూర్తి తెలిపారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, కొత్తపేటలో బ్యాంకు శాఖను ఏర్పాటు చేశామన్నారు. విశాఖపట్నంలో కార్యకలాపాలు ప్రా రంభించి రెండు తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిందన్నారు. సమావేశంలో రాఘవేంద్రరావు, అంజయ్య, కోటేశ్వరరావు, రామారావు, మల్లికార్జునరావు, ప్రకాశరావు, గణేష్ పాల్గొన్నారు.